మే- 2018

# పరిశుద్ధత

ఆధ్యాత్మిక మాస పత్రిక


ప్రధాన సంపాదకులు :

**రెవ.డా॥ కె. జోసఫ్**

సర్క్యులేషన్ :

**సామ్రాట్ కొడవటికంటి**

చందా వివరాలు :

సంవత్సర చందా రూ. 200/-

పోషక చందా రూ. 1500/-

జీవితచందా రూ. 5000/-

చిరునామా :

ఎడిటర్, పరిశుద్ధత

పోస్ట్‌బాక్స్ నెం. 28, క్లాపేట, 6వలైను

ఒంగోలు-523001, ప్రకాశంజిల్లా

ఫోన్: 08592-231281

సెల్ : 9704255416

బ్యాంక్ అకౌంట్ వివరాలు :

A/c Name: **K. Joseph**

A/c No.: **10957380353**

Bank: SBI Main Branch, Ongole

IFSC Code : SBIN0000890


## విషయసూచిక


| | | |
|---|---|---|
| సంపాదకీయం | ఎడిటర్ | 02 |
| తిమోతి | కొడవటికంటి | 03 |
| దేవుడు-సిరి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 06 |
| క్రైస్తవులు భయపడతగునా | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 07 |
| దెబోరా | శ్రీమతి రేచల్ జోసఫ్ | 09 |
| అభివృద్ధి | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 11 |
| సాక్ష్యము | డా॥ ఉషా సతీష్ | 12 |
| మదర్‌తెరీసా | బ్రదర్ కె. సామ్రాట్ | 16 |
| బైబిలు కథలు-మోషే మామయ్య కథలు | రెవ.డా॥కె.జోసఫ్‌గారు | 18 |
| విడువని దేవుడు | ఐ.ఇ.ఆర్.యఫ్. డెస్క్ | 20 |
| అక్షరయజ్ఞం - బైబిల్ క్విజ్ | శ్రీమతి కె.ప్రసన్న పరాక్రమ్‌గారు | 24 |



INDIA EVANGELISTIC & RELIEF FELLOWSHIP

EVANGELISM
- Church Planting
- Evangelistic Crusades
- Pastor's Seminars
- Youth Ministry
- T.V.Ministry
- Magazine Ministry
- Audio Ministry
- Jail & Prison Ministry
- IERF International Ministry
- Hanna Women Ministries

RELIEF
- Orphanage
- Child Development Centers
- Education (U.C.L.I. Schools)
- Widows & Lepers Care
- Medical Assistance
- Help in Natural Calamity
- Flood Relief
- Mobile Medical Ministry
- Children Care Ministry

# సంపాదకీయం.....



ప్రియ పరిశుద్ధత పాఠకులకు ప్రభువు నామమున శుభాభివందనములు.

'పరిశుద్ధత' మాస పత్రికను ఆదరిస్తున్న మీ అందరికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సంవత్సరం వేసవి ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి. భూమి అగ్నిగోళంలా మారినట్లు అనిపిస్తుంది కదా! ప్రతి సంవత్సరం ఎండ తీవ్రత అంతకంతకు పెరుగుతూనే ఉంది. ఈ వేడి తాపము తట్టుకోలేక అనేకమంది ఇళ్ళల్లో నుండి బయటకు రాలేక తన పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఈ ఎండ వేడిమిని తప్పించుకోడానికి మనం రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాము. అయితే రాబోవు అగ్ని ప్రళయమును తప్పించుకోడానికి మన దగ్గరున్న మార్గాలు ఏంటి? ఈ భూమి అగ్ని ప్రళయము కోసం సిద్ధం చేసి ఉందని బైబిలు చెపుతుంది. "ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగు దినము వరకు అగ్ని కొరకు నిలువ చేయ బడినవై, అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి" 2పేతురు 3:7. మరి మనం ఈ అగ్ని వలన నాశనము కాకుండా ఉండటానికి మనకున్న మార్గం ఏమిటి? ఈ భూమి మీద కేవలం వేసవి కాలంలో ఉండే ఎండ వేడిమికి తట్టుకోలేని వాళ్ళు నరకంలో అగ్నిగుండంలో అనుభవించబోయే ఆ నరకప్రాయమైన వేడి నుండి ఎలా తప్పించు కుంటారు. అక్కడ అగ్ని ఆరదు పురుగు చావదు. దేవుడు మనకు దయచేసిన మన ఆత్మను నరకము నుండి కాపాడాలంటే ఈ భూమి మీద మనం దేవుని చిత్తాన్ని నెరవేర్చాల్సి ఉంటుంది. ఈ భూమి మీద దేవుడు మనకు ఇచ్చిన పనిని సంపూర్తిగా నెరవేర్చాలి. ఈ దేహము దేవుని వలన మనకు అనుగ్రహించబడింది. కాబట్టి ఈ దేహముతో మనం దేవునిని మహిమపరచాలి. "క్రిందనున్న పాతాళమును తప్పించుకొనవలెనని బుద్ధిమంతుడు పరమునకు పోవు జీవమార్గమున నడుచుకొనును" సామెతలు 15:24.

దయచేసి చందా కట్టని వాళ్ళు, మీ సంవత్సర చందా కట్టి పత్రిక అభివృద్ధికి తోడ్పడవలసినదిగా కోరు చున్నాను. మీరు నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేయదలచి నట్లయితే మా అకౌంట్ నంబర్‌కి ట్రాన్స్‌ఫర్ చెయ్యండి. K. Joseph, A/c No. 10957380353, SBI Main Branch, Ongole, IFSC Code SBIN0000890. మీరు ఆన్‌లైన్‌లో మనీ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే దయచేసి మాకు 9440217726 నంబర్‌కి ఫోన్ చేసి చెప్పండి లేదా మీ పేరు, పత్రిక అడ్రస్ లేబుల్ మీద మీ సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫర్ చేసిన మొత్తం SMS చెయ్యండి. దేవుడు మిమ్మును సదాకాలము దీవించును గాక! ఆమెన్! —ఎడిటర్

**K. Joseph, SBI Main Branch, Ongole**
**A/c No. 10957380353**

| సీరియల్ నంబరు | |
|---|---|

సీరియల్

# తిమోతి

**7**

## (అపొస్తలుడు మూడవభాగం)

**– కొడవటికంటి**

ఆ సాయంకాలం చాలా అలసిపోయి లూదియ ఇంటికి బయలు దేరారు. సౌలు చాలా అలసటగా వుండి త్వరగా ఇంటికి వెళ్ళాలని నడుస్తున్నాడు పౌలు. సీల ముందు వెళ్తుంటే వెనుక వస్తున్న లూకాను ఎవరో పలకరిస్తే ఆగి అతనితో మాట్లాడుతున్నాడు. తిమోతి లూకా ప్రక్కనే నిలబడి చాలా దూరం వెళ్ళిన పౌలు, సీలను చూశాడు. సోదె చెప్పే అమ్మాయి వారి ఎదురుగా నిలబడి ఉంది. పౌలు చెయ్యి పైకి లేచింది "నీవు ఈమెను వదలి పొమ్మని యేసుక్రీస్తు నామమున ఆజ్ఞా పించుచున్నాను" అన్నాడు. వెంటనే ఆ చిన్నది నేలమీద పడిపోయింది. ఎవరో ఆమెను లేపి నిలబెట్టారు. ఆమె మౌనం గా నిలబడింది. ఈ సంగతి గమనించిన తిమోతి, లూకా గబగబ పౌలు దగ్గరకు వెళ్ళారు. దూరంగా ఉన్న పౌలు, సీల ల చుట్టూ పెద్ద సమూహం కనిపించింది. ఏవో అరుపులు, కేకలు, గాలిలోకి చేతులెత్తి అరుస్తున్నారు. వారిద్దరు అక్కడకు చేరేటప్పటికి పౌలు, సీలలను జనం కొట్టుకుంటూ ఎక్కడికో తీసుకొని వెళ్తున్నారు. తిమోతికి చాలా కోపం వచ్చింది. ఆ గుంపులోకి జొరబడాలని ముందున్న వారిని నెట్టుకుంటూ వెళ్ళబోయాడు. లూకా తిమోతిని బలవంతంగా బైటకు లాగా డు. తిమోతి రొప్పుతూ "పౌలుగారు, పౌలుగారు" అంటూ చెయ్యి అటు చూపిస్తున్నాడు. లూకా మౌనంగా ఉండమని సైగచేశాడు. "ఇప్పుడు మనం ఆ గుంపులోకి వెళ్ళి చేయ గలి గిందేమి లేదు. పైగా, మనం కూడ అందులో ఇరుక్కుంటాము. ఏదైనా చేయగలిగితే బయట నుండి మాత్రమే చేయాలి" అన్నాడు. ఆ గుంపు కదిలి గ్రామ చావడి వద్దకు చేరారు. తిమోతి, లూకా గుంపులో ఒకరివలె నిలబడి చూస్తున్నారు. ఇంతలో న్యాయాధిపతులు వచ్చి అక్కడున్న ఆసనముల మీద కూర్చున్నారు. పౌలు అంగీ రెండుచోట్ల చినిగి ఉంది. సీల వెంట్రుకలు ముఖం మీద చెల్లాచెదరుగా లేచి ఉన్నాయి. న్యాయాధిపతులు కూర్చున్నప్పుడు జనులందరు తలవంచి నమస్కారం చేశారు. పౌలు, సీలలు మాత్రం నిశ్చింతగా నిల్చున్నారు. పౌలు, సీలల ముందు నిల్చున్న అతను చాలా కోపంగా ఉన్నాడు. అతను కొంచెం ముందుకు వచ్చి ఈ మనుష్యులు అని వారి వైపు చెయ్యి చూపిస్తూ కోపంతో ఊగి పోయాడు. "రోమీయులమైన మనము" అని రొప్పుతూ "అంగీకరించుటకైనను, చేయుటకైనను కూడని ఆచారములు ప్రకటించుచున్నారు" అంటుంటే వెంటనే గుంపులో నుండి వేరొకతను చెయ్యి పైకెత్తి "ఈ పట్టణమును గలిబిలి చేయు చున్నారు" అన్నాడు. అంతలోనే గుంపంతా ఒక్కసారిగా ముందుకు కదిలారు. తిమోతి గుండె దడదడ కొట్టుకుంది. లూకా చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు. న్యాయాధిపతులు లేచి నిలబడ్డారు. అక్కడున్న బంట్రోతులతో ఏదో చెప్పి వాళ్లు లోపలికి వెళ్ళిపోయారు. తిమోతి, లూకా చావడికి తూర్పున ఉన్న ఇనుప చువ్వల దగ్గరకు వచ్చారు. లోపలికి చూస్తే ఆ బంట్రోతులు సౌలు, సీల అంగీలు తీసి ఆవరణ మధ్యలో ఉన్న రెండు స్తంభాలకు వారిని వారులతో కట్టి, ఇద్దరు భటులు వారి చెరొక ప్రక్క నిలబడి బెత్తాలతో వీపు మీద కొట్టసాగారు. తిమోతికి ఏడుపొచ్చింది. "ఎంతసేపు కొడతారు?" అని లూకా తో అంటూనే వారిని చూసి "అరే, వీపంతా రక్తమయం అయిపోయింది" అన్నాడు. లూకా కళ్ళు నీటితో నిండి ఉన్నా యి. అక్కడ బెత్తాలతో కొట్టటం ఆగిపోయింది. ఆ రెండు బెత్తాలు రక్తంతో తడిసి ఎర్రరంగు పూసినట్లుగా ఉన్నాయి. తిమోతి మరలా లోపలికి చూశాడు పౌలు, సీల ముఖాలు ఎర్రగా ఉబ్బి ఉన్నాయి. కళ్ళు ఎర్రగా ఉన్నాయి. సీల చాలా నీరసంగా కనిపించాడు. ఇద్దరు భటులు వారిని లోపలి గదిలోకి తోసుకొని వెళ్ళారు. లూకాగారివైపు తిరిగి "ఎక్కడికి తీసుకెళ్తున్నారు" అని అడిగాడు తిమోతి. "విచారణ జరగలేదు కదా. ప్రొద్దుపోయింది అందువల్ల రేపు విచారణ జరుగుతుంది. అప్పటివరకు చెరసాలలో ఉంటారు" అని చెప్పాడు లూకా. "చెరసాల ఎక్కడ?" అడిగాడు తిమోతి.

"ఇంతకు ముందు నీకు చూపించానుగా పాడుపడిన

కోట, దాని నేలలో పురాతనమైన సొరంగాలను చెరసాలగా చేశారు" అని తిమోతి చెయ్యి పట్టుకొని లూదియ ఇంటి వైపుగా బయలుదేరాడు. లూదియా రెండుసార్లు వచ్చి భోజనాలకు పిలిచింది. తిమోతికి తెలుసు ఆ పూట ఇంట్లో ఎవరూ భోజనం చెయ్యలేదని. రాత్రి నిద్ర పట్టలేదు. మగతగా మంచం మీద అటు ఇటు పొర్లుతూనే ఉన్నాడు. లుస్త్రలో రాళ్ళతో కొట్టబడినప్పుడు పౌలు ఎలా ఉన్నాడో ఇప్పుడూ అలానే ఉన్నాడు. ఆయన ముఖంలో ఏ భావనా కనిపించలేదు.

రాత్రి నాల్గవ జామున ఎక్కడో కోడి కూస్తుంది. ఇంతలో దూరంగా ఏదో శబ్దం వినిపించింది. పెద్దగాలి బలంగా వీస్తుంటే వచ్చే శబ్దం. తాను పడుకున్న మంచం ఉయ్యాలలాగ ఊగిపోయింది. పైకప్పు నుండి మట్టి ఇసుక తన తలమీద రాలింది. భూకంపం, తన కెదురుగా ఉన్న గోడ మీద ముందు క్రిందనుండి పైకి గీతలా కనిపించింది. అది వెంటనే పెద్దగా చీలింది. తన కాళ్ళ క్రింద భూమి గజగజ వణకుతున్నట్లుగా ఉంది. తన కాళ్ళు కూడా భయంతో వణకుతున్నట్లుగా ఉన్నాయి. ఎవరో బలంగా నెట్టినట్లుగా తలుపు  తెరుచుకుంది. వెంటనే ఒక్క అంగలో బయటకు వెళ్ళాడు. వీధి నిండా జనమే. పిల్లల అరుపులు, తల్లుల ఆక్రందనలు. ఇంతకు ముందు కూడా భూకంపం రావటం లుస్త్రలో రెండు సార్లు చూశాడు. అవి చాలా స్వల్ప వ్యవధిలో పోయినవి. కాని ఇది మహా పెద్ద భూకంపం. తన ఎడమ ప్రక్కన రెండు మూడు ఇళ్లు కూలిపోయి ఉన్నాయి. ఎడమ ప్రక్కన లూకాగారు నిలబడి ఉన్నాడు. "పౌలుగారు ఎలా ఉన్నారో" అన్నాడు చిన్నగా. "ఈ భూకంపం వారి కొరకే వచ్చింది" అన్నాడు లూకా ఆలోచిస్తున్నట్లుగా. తిమోతికి అర్థంకాలేదు. వెంటనే పాడుబడిన కోటవైపు పరుగెత్తనారంభించాడు. లూకా పిలుస్తున్నా వినలేదు. దారిలో ఉన్న వీధి దీపాలు నేలను పడి మండిపోతున్నాయి. ఎక్కడో దెబ్బలు తగిలిన వారి ఆర్తనాదాలు. కోట దగ్గరకు వస్తే ఎవరూ కనిపించలేదు. లోపలికి ప్రవేశిస్తుంటే ఎవరో ఒక భటుడు ఎదురుగా వస్తున్నాడు. అగి అతనిని చెరసాల ఎక్కడ అని అడిగితే అతడు వెనుక వైపు చూపించాడు. క్రిందకి వెళ్లటానికి మెట్లు ఉన్నాయి. అంతా చీకటిగా ఉంది. మెట్లు దిగి క్రిందకు వచ్చాడు. మనసులో ఆందోళన నేలలోని చెరలో ఉంచిన పౌలు, సీలలకు ఏమైనా జరిగిందా అనుకుంటూ కొంచెం దూరం పరుగెత్తాడు. ఖైదీలందరూ గుండ్రంగా నిలబడి ఉన్నారు. పౌలు, సీలల ఎదురుగా దీపం చేతిలో పట్టుకొని వణకుతున్న చెరసాల అధికారితో "ప్రభువైన యేసునందు విశ్వాసముంచుము" అని ఒక అడుగు ముందుకేసి ప్రేమగా "అప్పుడు నీవును, నీ యింటి వారును రక్షణ పొందుదురు" అన్నాడు పౌలు. తిమోతి చుట్టూ చూశాడు. చెరసాల తలుపులు తెరువబడి ఉన్నాయి. పై మెట్లమీద నుండి పది మంది భటులు క్రిందికి దిగి వస్తున్నారు. ఖైదీలందరు నిశ్శబ్దంగా నిలబడి ఉన్నారు. చెరసాల అధికారి కొంత తేరుకున్నాడు. భటులను చూసి "ఎవరినీ ఏమీ అనవద్దు. అందరిని వారి వారి గదులలో ఉంచి తలుపులు బిగించండి" అని పౌలును, సీలను చెయ్యి పట్టుకొని వేరే గది లోనికి తీసికొని వెళ్ళి వారి వీపు మీద గాయలను నీటితో, తర్వాత నూనెతో కడిగాడు. తర్వాత అందరూ కలిసి బయటకు నడిచారు. తిమోతి పౌలు ప్రక్కగా వచ్చి ఆయన చెయ్యి పట్టుకొని పై భాగానికి వచ్చేటప్పటికి తెల్లవారి ఉంది. అందరూ కలిసి చెరసాల అధికారి ఇంటికి బయలుదేరారు. దారిలో లూకా కలిశాడు. అధికారి ఇల్లు కూడా భూకంపానికి కొంచెం దెబ్బతింది. లోపలికి వెళ్ళిన తర్వాత అందరూ కూర్చున్నారు. పౌలు యేసు ప్రభువును గురించి చెప్తుంటే అందరూ నిశ్శబ్దంగా విన్నారు. చెరసాల అధికారి కుటుంబంలోని వారంతా ప్రార్థనా స్థలం వద్దనున్న నదీతీరం చేరారు. లూదియ కూడా వచ్చింది. అక్కడ ఒడ్డున సీల ప్రార్థన చేసి అధికారికి అతని కుటుంబ సభ్యులకు బాప్తిస్మం ఇచ్చాడు. అందరూ కలిసి సంతోషంగా అధికారి ఇంటికి వచ్చారు. అక్కడ భోజనం చేసిన తర్వాత విశ్రాంతిగా కూర్చుని మాట్లాడుకుంటున్నారు.

"నిన్న రాత్రి మీ కాళ్ళకు బొండలేసి బిగిస్తుంటే నాకు చాలా ఆశ్చర్యమేసింది. ఎందుకంటే మీరు అన్ని దెబ్బలు తిని మౌనంగా ఉన్నారు. తర్వాత రాత్రంతా పాటలు

పాడుతూ మధ్యమధ్యలో ప్రార్థన చేసుకుంటుంటే నాకేమి అర్థంకాలేదు. మొదట్లో మీ పాటలకు విసుగేసింది. నిద్ర పట్టలేదు. కానీ అందులోని భావం నాకు ఏదో ఉత్తేజాన్ని కలిగించింది. గొఱ్ఱెలవలె తప్పితిమి అరుదెంచె కాపరియై అర్పించె ప్రాణమును అనే పదము ఇప్పుడు నాకు సొంత మయినట్లుగా ఉంది" అన్నాడు అధికారి. "మరి మీరెం దుకు చెరసాలలో భూకంపం వచ్చిన తర్వాత మీ కత్తిదూసి చంపుకోబోయారు" అని అడిగాడు సీల.

"నేను పండుకున్న బల్లమీద నుండి క్రిందపడ్డాను. లేచి చూస్తే నేలంతా కదులుతుంది. దీపాలు ఆరి పోయాయి. ఎక్కడా ఏ శబ్దము వినబడలేదు. ఖైదీలంతా పారిపోయి ఉంటారనుకున్నాను. నేను విధి నిర్వాహణలో నిద్ర పోకూడదు కదా. నేను నిద్రపోయాను కాబట్టి ఖైదీలు పారి పోయారనే నేరారోపణ క్రింద నాకు మరణశిక్ష విధిం చబడుతుంది. అందుకే ముందే మరణించాలను కున్నాను. అంతలో పౌలు నీవు ఏ హానియు చేసికొనవద్దు అని అరచి నప్పుడు ఆ అరుపు ఆకాశం నుండి వచ్చింద నిపించింది. మేమందరం ఇక్కడనే ఉన్నామని అన్నప్పుడు నేను తేరుకొని దీపం తెమ్మని చెప్పి మీ దగ్గరకు వచ్చాను" అని అంటు న్నప్పుడు బయట ఇద్దరు భటులు నిలుచుండి అధికారికి వంగి వందనాలు చేశారు.

అధికారి వారి యొద్దకు వెళ్ళి మాట్లాడి సంతోషంగా లోపలికి వచ్చి "మిమ్ములను విడుదల చేయమని న్యాయాధి పతులు వర్తమానం పంపియున్నారు. గనుక మీరిప్పుడు బయలుదేరి పోవచ్చును" అని అన్నాడు. పౌలు నిశ్చలంగా విన్నాడు. అందరూ పౌలు వైపు చూస్తున్నారు. అధికారి పౌలు ముఖంలోకి చూస్తూ ఎదురుగా ఉన్న ఆసనం మీద కూర్చున్నాడు."వారు న్యాయం విచారింపకయే రోమీయుల మైన మమ్మును" అనగానే చెరసాల అధికారి ధిగ్గున లేచి నిలుచున్నాడు. "బహిరంగంగా కొట్టించి చెరసాలలో వేయించి ఇప్పుడు మమ్మును రహస్యంగా వెళ్ల గొట్టుదురా? మేము ఒప్పము" అని ఆగి తిమోతి వైపు చూశాడు. తిమోతి ముఖం మెరుస్తుంది. ఇప్పుడు ఆ న్యాయాధి పతులకు రాబోయే శిక్షను తలంచుకొని సంతోషించాడు. "వారే వచ్చి మమ్ములను వెలుపలకు తీసికొని వెళ్ళవలెను" అన్నాడు. అధికారి పౌలు వైపు చూచి గబగబ బయటకు వెళ్లి అక్కడ నిలుచున్న భటులతో మాట్లాడి వచ్చాడు. పౌలు ఎదురుగా నిలబడి "మరి మీరు నిన్న సాయంకాలం మిమ్మును బంధించినప్పుడు మీరు రోమీయులని ఎందుకు చెప్పలేదు" అని అడిగాడు అధికారి. పౌలు చాలాసేపు మౌనంగా ఆలోచించి "నిజమే, నేను ఎందుకు చెప్పలేదు" అని "రాత్రి కూడా ఆలోచించాను, దేవుడు నాతో ఎందుకు ఆ సంగతి చెప్పనీయలేదో ఇప్పుడు నాకు అర్థమయ్యింది" అని చెప్పాడు పౌలు. "ఎందుకని" అడిగాడు అధికారి ఆతృతతో. అక్కడ కూర్చున్న వారం దరూ అదే పరిస్థితిలో ఉన్నారు. పౌలు తాను కూర్చున్న స్థలము నుండి కొంచెం ప్రక్కకు జరిగాడు. వీపు మీద నుండి రెండు బొట్లు నేలమీద పడ్డాయి. అందరూ వాటిని చూశారు. అందరి ముఖాలు దుఃఖంగా మారిపోయాయి.

"మేము చెరసాలలోకి రాకపోతే దేవుడు రాత్రి భూకంపము రప్పించే వాడు కాదు. ఈ ఇంటి రక్షణార్థం ఇదంతా జరిగింది" అన్నాడు లూకా. ఇంతకు ముందు తనతో అన్నమాట గుర్తు చేసుకున్నాడు. "నా యింటి రక్షణ కొరకు దేవుడు మిమ్ములను ఇంతగా శ్రమల పాలు చెయ్యాలా? దేవునికి వేరే దారి లేదా?" అన్నాడు అధికారి బొంగురు గొంతుతో దుఃఖమును ఆపుకుంటూ.

**(సశేషం)**


**మీరు బ్యాంక్ అకౌంట్ ద్వారా చందా**

| | |
|---|---|
| **Name** | **: K. Joseph** |
| **A/c Number** | **: 10957380353** |
| **Bank** | **: State Bank of India Main Branch, Ongole** |
| **IFSC Code** | **: SBIN0000890** |


మీ చందాను నెట్‌బ్యాంకింగ్ ద్వారానే పంపాలి. చందా పంపిన తర్వాత 9440217726 కి ఫోన్ చేసి చెప్పాలి లేదా మీరు కట్టిన మొత్తము, ట్రాన్సాక్షన్ నంబరు మెసేజ్ చెయ్యాలి.

# దేవుడు-సిరి

మనిషి జీవించటానికి మూలము నీరు. ఈ నీరు ఎక్కడ దొరుకుతుందో అక్కడ మనిషి తన ఉనికిని ఏర్పాటు చేసుకొన్నాడు. నీరు లేని చోటు శ్మశానమే అవుతుంది. అబ్రామును నీరు సమృద్ధిగా లభించే స్థలము "ఊరు" అనే చోట యూఫ్రటీస్ నదిఒడ్డున ఉన్న ఊరినుండి "నేను నీకు చూపించే ఊరికి బయలుదేరమన్నాడు." అబ్రాము ఆస్థి అంతా పశువులే! వాటికి జీవం నీరు. నీరు దొరకని ప్రాంతం అంటే నదులు, కాలువలులేని ప్రాంతము కనానుకు తీసుకొని వచ్చాడు. ఇశ్రాయేలీయులతో మోషే-మీరు స్వాధీనపరచు కొనబోవు దేశము మీరు బయలుదేరివచ్చిన ఐగుప్తు దేశము వంటిదికాదు. అక్కడ విత్తనములు విత్తి, కూరతోటకు నీరు కట్టినట్లు నీ కాళ్ళతో చేలకు నీరు కట్టాలి. అయితే మీరు నది దాటి స్వాధీనపరచుకొనుటకు వెళుచున్న దేశము కొండలు గల దేశము. అది ఆకాశ వర్షమును త్రాగును. అది నీ దేవుడైన యెహోవా లక్ష్యపెట్టు దేశము. నీ దేవుడైన యెహోవా కన్నులు సంవత్సరాది మొదలుకొని సంవత్సరాంతము వరకు ఎల్లప్పుడు దానిమీద ఉండును. దేవుడు ఇశ్రాయేలీయులకిచ్చిన దేశములో కొండలు, లోయలు, ఉన్నవేకాని జలపాతాలుకాని, చెరువులే కానీ, నదులేకానీ లేవు. దానినే ఆయన పాలు తేనెలు ప్రవహించుదేశము అంటున్నాడు. పాలు తేనెలు ప్రవహించుటకు పశువులు, అడవులు లేవు. ఇశ్రాయేలీయుల సంఖ్యలో లక్షమంది ఓ నది ప్రక్కన నడిస్తేనే కాని వారి దాహము తీరదు. అయితే అరణ్యములో ఆయన బండను చీల్చి సముద్ర మంత సమృద్ధి గా వారికి నీరు త్రాగించెను. అంటే ఓ మనిషికాని, ఓ ఊరుకాని ఓ దేశము కాని ఈ లోకములో పాలు తేనెలు త్రాగి జీవించటానికి ఆ మనిషికి అందుబాటులో ఉన్న వనరులు మూలము కాదని, యెహోవా సెలవిచ్చిన ప్రతి మాటవలన మనుష్యులు బ్రతుకుదురని వారితో అన్నాడు. నాటి ఇశ్రాయేలీయులు అరణ్యములో నలభై సంవత్సరములు జీవించినా తర్వాత కనానులో జీవించిన యెహోవా మాట వలననే అనే సంగతి మరచిపోకూడదు. ఈనాడు మానవజాతి మనుగడ కొరకు ఏర్పరచుకొనిన కట్టడాలు, కట్టుబాట్లు దేవుని నోటి మాటవలన జీవించేవిగా ఉండకపోతే అవన్నీ అనర్థాలే!

పిల్లలు పుట్టకుండా ఎందరో ఆపరేషన్లు చేయించు కుంటున్నారంటే ఈ కాలంలో బ్రతకలేరు, బ్రతికించలేము అంటున్నారు. దేవుడు భూమిని నింపమని ఆశీర్వదించితే నేటి ప్రకృతి అనర్థాలన్నిటికి మానవజాతి సంఖ్య పెరగటమే కారణం అని మేధావులు చెప్తున్నారు. రేపటి కొరకు దాచుకో, బిడ్డలకొరకు ఆస్థులు సంపాదించి, వృద్ధాప్యం కొరకు కూడబెట్టు అనే నినాదాలన్నీ అనర్థాలకే గదా! ఈలోకంలో మనం నిశ్చింతగా, దీవెన కరముగా బ్రతకటానికి దేవుడు కొన్ని సూత్రాలు ఏర్పరచాడు. మొదటిది నీ సొంతము అను కొనిన ప్రతిదానిలో దేవుని భాగము తీసి ఇవ్వు. నీ ఆహారము ఆకలిగొనిన వానికి పెట్టుటయు, నీ రక్త సంబంధికి నీ ముఖము త్రిప్పకుండుటయు, దిక్కుమాలిన బీదలను నీ ఇంట చేర్చుకొనుటయు, వస్త్రహీనుడు నీ కంటబడినపుడు వానికి వస్త్రము నిచ్చుటయు ఇదియే గదా నా కిష్టమైన ఉపవాసము అంటున్నాడు. ఆలాగున నీవు చేసినయెడల నీ వెలుగు వేకువ చుక్క వలె ఉదయించును. స్వస్థత నీకు శీఘ్రముగా లభించును. నీ నీతి నీ ముందర నడచును. యెహోవా మహిమ నీ సైన్యపు (కుటుంబము) వెనుకటి భాగమునకు కావలియుండును. అప్పుడు నీవు పిలువగా యెహోవా ఉత్తరమిచ్చును. నీవు మొఱ్ఱపెట్టగా ఆయన నేనున్నానని. ఇంతకంటే దేవుడు మానవులకు ఏమి వాగ్ధానము చేయగలడు? ఏ రోగము లేకుండా చేసి కుటుంబమునకు ఆయన కావలి కాచినప్పుడు నా కుటుంబముకాని, మరెవరి కుటుంబమయినా బీదలుగా ఈ లోకములో జీవిస్తారా?దేవుని నమ్ముకోవడం అంటే ఏమిటి? ఈ మాట లను నమ్మనివారు దేవుని నమ్మినట్లేనా? మన జీవనమంతయు దేవునిలో భద్రపరచబడినది అని నమ్మేవారే దేవుని నమ్మినవారు.

9



# క్రైస్తవులు భయపడతగునా?

రెవ.డా॥ కె.జోసఫ్

ఎవరైతే సాతానుని స్వభావాన్ని స్వీకరిస్తారో వారు వాడి శిక్షలో కూడ పాలు పొందుతారు. ఎపుడైనా ప్రభుత్వాలు ఈ విధమైన ముద్రను ధరించాలని చట్టం చేసినపుడు ప్రజలు ముఖ్యంగా విశ్వాసులు దాని అంగీకరించకూడదు. ఎందుకంటే రక్షణ కోల్పోతారు. మరియు ఏ విధమైన కృపకు పాత్రులు కారు. కనుక హెచ్చరింపబడాలి. పరలోకాన్ని లేదా నరకాన్ని ఎన్నుకొను అవకాశం ఇది. మనము నివసించునది సరియైన సమయము. నెఫీలీయులు తిరిగి వస్తారని యేసు చెప్పినట్లు వారు వచ్చారు. ఎవరైతె యేసు ద్వారా దొరికే రక్షణ వస్త్రాన్ని ధరించుకుంటారో వారికి ఈ దుష్ట జీవుల నుండి రక్షణ ఉంటుంది. ఎవరైతే వాటి ఆశలకు లోబడతారో వారికి ఉండదు. తన రక్షణను సందిగ్ధంలో పడవేసే అటువంటి ముద్రను ఎవరు తీసుకోరుగా అని నీవు ప్రశ్నించవచ్చు. ఇది మోసపూరితమైనది. ఈ ముద్రను ఆశించే విధంగా ప్రాథమికంగా పావులు కదుపుతున్నది వాటికన్ అని నేను వివరించాను. నీవు మానవస్థితి కంటె అధికమైన స్థితిలోకి వెళ్ళాలంటె ఈ జన్యుపరమైన మార్పు ఖచ్చితంగా స్వీకరించాలని సాతాను కుతంత్రపు గ్రహాంతర రక్షకుడు వెల్లడిస్తాడు. పైన పేర్కొన్నట్లు నేను చెప్పిన క్యారట్ (తాయిలం) ఇదే. ఈ ముద్ర పొందకపోతే నీవు మరణిస్తావు అనేది చక్కెరపాకం లాంటిది. దీని పొందకపోతే గొప్ప ప్రమాదంలో పడతారు అని ఆ గ్రహాంతర రక్షకుడు మోసపరుస్తాడు. మన భూమి ఉనికే ప్రమాదంలో ఉందని ఈ భూస్థితి నుండి మరొక వాతావరణ స్థితిలోకి మార్చబడవలసిన అవసరం ఉందని హెచ్చరిస్తాడు. ఆ ప్రమాదం తప్పించడానికి ఈ భూమిపై దీని పొందని వారిని తీసివేయవలసి ఉంటుందని చెప్తాడు. ఆ విధంగా భూ మండలాన్ని భయోత్పాతంలోనికి వణుకు లోనికి నెట్టి రక్షించండి అని మొరపెట్టేటట్లు చేస్తాడు. ఎంత ఘోర మోసము! ఎవరైతే ముద్ర పొందరో వారిని ఏరి వేయ డానికే గ్రహాంతర జీవులు ఎదురు చూస్తుంటాయని వెల్లడిస్తాడు. మరో శ్రమల కాలంలో నుండి తప్పించబడి ఎత్తబడే సంఘానికి వారు ఈవిధంగా తమ అనుకూల నిర్వచనమని ఇస్తుంటారు.

యేసు మానవాతాకారం నుండి ఆయన ప్రణాళికలన్నిటిని అపవాది ఎదుర్కోవాలని చూస్తుంటాడు. ఏ విధంగా పరిశుద్ధాత్మ ఆవరింపు ద్వారా మరియ- ఇమ్మానుయేలును అనగా దేవుని కుమారుని గర్భము ధరించిందో, అలాగే అపవాదియైన సాతాను తన గుణ గణాలను క్రీస్తు విరోధిలోనికి చొప్పించి అతనిని నాశన పుత్రునిగా మారుస్తాడు (యోహాను 17:12, 2థెస్స 2:3). ఇవి రెండు కూడా ఆది 3:15లో- అంతము వరకు స్త్రీ సంతానమునకును అపవాది సంతానమునకును వైరము అని చెప్పబడినట్లుగా ఈ క్రీస్తు విరోధి సాతానుని రూపంలో చేయబడినవాడు. మానవ సహజ జన్యువును మరియు మానవ అసహజ జన్యువును మానవుడు గుర్తించే సరికి, దేవుడు ఆ మృగపు ముద్రను గురించి చేసిన హెచ్చరికను అర్థం చేసుకునే సమయం చేజారి పోయి ఉంటుంది. ఈ ముద్రను పొందడం ద్వారా తాను బహుచర జీవిగా, మానవాతీతంగా మారతానని ఎవడైనను అనుకుంటె అంతకంటె ఘోరమైన శోధన మరొకటి ఉండదు. ఎపుడైన గ్రహాంతర జీవుల గురించి విన్నప్పుడు వారు ఏ విధమైన శోధనలో పడకుండ తాము మందను ప్రతి ఒక్క కాపరి హెచ్చరించవలసిన బాధ్యత ఉన్నది.

క్రొత్తగా ఎన్నుకొనబడిన పోప్ రోము కేథలిక్ విశ్వాసము మరియు పోప్ ఆధిపత్యం గురించి నొక్కి చెబుతుంటాడు. చివరకు ప్రపంచంలోని క్రైస్తవులందరి మీదను ప్రజలందరి మీదను తన అధికారమును జెసూట్స్ ఆశించిన విధంగా ప్రకటించును. ఆత్మీయ కుంచుకతను తొలగించె ప్రపంచ ఐక్యమతమును వెలుగులోనికి తెచ్చుటకు వివిధ మతా ధికారులు దీని కొరకై తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. వారు ఎన్ని ఆలోచనలతో ముందుకు వచ్చిన పర లోకానికి వెళ్ళే మార్గము యేసు మాత్రమే (యోహాను 14:6, అ.కా. 4:12). ఈ దుష్ట లోకమునుండి విడిపింపబడి, నిరీక్షణ సువార్తను ప్రకటించే మన తీర్మానాన్ని ప్రభావితం చేసే రాబోవు ఘటనల గురించిన జ్ఞానమును మనం నిర్లక్ష్యం చేయకూడదు. మనకు నిరీక్షణ కలదా? అవును కలదు.

**పరిశుద్ధ మరియు అపరిశుద్ధ సంఘము :**

అంత్యదినములలో రెండు రకముల సంఘాలు ఉండునని దానియేలు ప్రవచనము చెప్పాడు. దానియేలు 12:1,2, 9,10

**1. ఆ కాలమందు నీ జనుల పక్షమున నిలుచునట్టి మహా అధిపతియగు మిఖాయేలు వచ్చును. అప్పుడు నీ జనులు రాజ్యముగా కూడిన కాలము మొదలుకొని ఈ కాలము వరకు ఎన్నటికిని కలుగనంత ఆపద కలుగును. అయితే నీ జనులలో గ్రంథమునందు దాఖలైన వారెవరో వారు తప్పించుకొందురు.**
**2. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు. కొందరు నిత్యజీవము అనుభవించుటకును, కొందరు నిందలపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు.**

**9. అతడు-ఈ సంగతులు అంత్యకాలమువరకు మరుగుగా ఉండునట్లు ముద్రింబడినవి గనుక, దానియేలూ, నీవు ఊరకుండుమని చెప్పెను.**

**10. అనేకులు తమ్మును శుద్ధిపరచుకొని ప్రకాశమానులును నిర్మలులును అగుదురు. దుష్టులు దుష్ట కార్యములు చేయుదురు గనుక ఏ దుష్టుడును ఈ సంగతులను గ్రహింపలేకపోవును గాని బుద్ధిమంతులు గ్రహించెదరు.**

దానియేలు గ్రంథమును దాని అనుబంధ గ్రంథమైన ప్రకటనలోను వ్రాయబడినదానిని అర్థం చేసుకొనుచు, పరిశుద్ధులుగాను, మచ్చలేని వారుగ అంత్యదినములలో మార్చబడుదురని 9 మరియు 10వ వచనాలలో మనం చూస్తాము. కాని దుష్టులు దీనిని అర్థం చేసుకోలేరు. ఎందు కంటె బైబిలు చదవరు. అందులో యుగయుగముల కొరకు వ్రాయబడియున్న దేవుని ప్రణాళికను అపవాది తంత్రములను గ్రహింపరు. అదే సమయంలో నిజ సంఘము పరిశుద్ధ పరచబడి, మచ్చలేనిదిగా శుద్ధిచేయబడును అయితే దుష్ట సంఘము ఇంకను నశించును (ప్రకటన 22:11). సంఘము కొలిమివేయబడి శుద్ధిచేయబడుట ద్వారా రాకడలో విత్తబడని అవిశ్వాసుల వంటి చెత్త వేరు చేయబడి సంఘము శుద్ధీ కరింపబడునని దానియేలుకు దూతద్వారా ఇవ్వబడిన సందేశం బోధ చేస్తుంది. అదే సమయంలో దుష్ట సంఘము ఇంకను పాపంలో కూరుకొనిపోవును. నిజంగా మారుమనస్సు పొంది రక్షింపబడిన విశ్వాసులు అంత్య దినముల గురించిన అవగాహన కలిగియుంటారు. కాని దుష్ట సంఘ విశ్వాసులు వీటిని గ్రహింపలేరు. అంతేకాక వారి రక్షణను నిర్లక్ష్యం చేస్తు ఇంకను దుష్టత్వంలో ఉంటు వాక్యపు హెచ్చరికలను పెడచెవిన పెడతారు. మనము నివసిస్తున్న ఈ కాలం గురించి నీవు అర్థం చేసుకొనుటకు మరియు నిన్ను శుద్ధి చేయు ఉద్దేశంతో ప్రభువు ఈ హెచ్చరిక మాటలను నీకు పంపియున్నాడు. రాకడ ఆలస్యమైన భవిష్యత్తులో మనం తెలుసుకోవలసిన జ్ఞానయుక్తమైన నిర్ణయాలను మూయబడిన తలుపుల వెనుక జరుగుచున్నవి ఇబ్బంది పెట్టనీయకుంటునట్లు వాటిని అలక్ష్యం చేయకుందుము. మానవుల యెడల దేవుని ప్రణాళిక ఏమై యున్నదో తెలుసుకొని విశ్వాసులు దీనులును, సాత్వికులును దేవుని వాక్యమందు సమయం గుడుపుతు ఆయన ప్రేమను కరుణను గ్రహిస్తారు. వారు లోక వార్తపత్రికలలో గూఢా ర్థములను గ్రహించెదరు. మిమ్ములను ఆదరించె కొన్ని విష యాలు రాకడ సంబంధమైనవి మీకు గతంలో తెలియజేశాను.

**...మిగతా 21వ పేజిలో**

స్త్రీల విభాగము

# దెబోరా



శ్రీమతి కె. రేచల్ జోసఫ్,
హన్నా ఉమెన్స్ ప్రెసిడెంట్

ఇశ్రాయేలీయులను నడిపించిన మోషే, తరువాత యెహోషువ చనిపోయాక ఇశ్రాయేలీయులకు సరియైన నాయకుడు లేకపోయాడు. దేవుడే వారిని నడిపిస్తూ వచ్చాడు. కాని వారు దేవునికి సరిగా లోబడక ఆయనకు విరోధంగా పాపం చేస్తున్నందువల్ల దేవుడు కొన్నిసార్లు వారి శత్రువులకు వారిని అప్పగిస్తూ వున్నాడు. ఆ శత్రువుల కఠిన రాజ్యపాలనలో బాగా నలిగి పశ్చాత్తాపముతో యెహోవాకు మొరపెడుతూ ఉండేవారు.

అలాంటి సమయాల్లో దేవుడు వారి మొరలు విని కనికరించి వారికి ఒక న్యాయాధిపతిని ఏర్పాటుచేస్తూ ఉండేవాడు. అలాంటి సమయంలోనే ఒత్నీయేలు, ఏహూదు అను న్యాయాధిపతుల తరువాత ఒక స్త్రీని న్యాయాధిపతిగా ఏర్పాటు చేయడం ఆశ్చర్యంగా ఉంది. ఆ దినాల్లో స్త్రీలకు ఆధిక్యత తక్కువే! అయినా దేవుడు ఒక స్త్రీని న్యాయాధిపతిగా నియమించాడు. ఆమె పేరు "దెబోరా!" ఆమె భర్త పేరు 'లప్పీదోతు!' దెబోరా యెహోవా యందు భయభక్తులు కలిగిన స్త్రీ. దేవునితో ఎక్కువ సహవాసము కలిగి వున్నందున ఆమె "ప్రవక్తి"గా ఉంటూ వుంది. ఎఫ్రామీయుల మన్యంలో "రామా"కును "బేతేలు"కును మధ్య నున్న "దెబోరా వృక్షం" క్రింద కూర్చుని ప్రజలకు న్యాయాధిపతిగా తీర్పు తీరుస్తుండేది. తీర్పుకోసం ఇశ్రాయేలీయులు ఆమె దగ్గరకు వస్తు ఉండేవారు. ఆమె పై వారికి చాలా నమ్మకం. ఎందుకంటే ఆమె దేవుని చిత్త ప్రకారం తీర్పు తీర్చగలిగిన ప్రవక్తి!

దెబోరా న్యాయాధిపతిగా నియమించ బడేటప్పటికి ఇశ్రాయేలీయులు అప్పటికి ఇరవై ఏండ్ల నుండి కనానీయుల పాలనలో కఠినమైన శ్రమలు అనుభవిస్తున్నారు. వారి రాజు "యాబీను" అతని సేనాధిపతి "సీసెరా" వారిని బహుగా కష్టపెట్టారు. వారికి చాలా గొప్ప సైన్యం వుంది, తొమ్మిది వందల ఇనుప రధాలున్నాయి. ఈ బాధలన్నీ వారు భరించలేక తాము దేవునికి విరోధంగా చేసిన పాపానికి పశ్చాత్తాపంతో దేవునికి మొరపెట్టారు. (న్యాయా 4:3) అప్పుడు దేవునితో ఎప్పుడూ సహవాసం కలిగిన ప్రవక్తి దెబోరాతో దేవుడు మాట్లాడాడు. అప్పుడు దెబోరా, అబీనోయము కుమారుడైన బారాకును పిలవనంపింది. దేవుడు ఆమెతో చెప్పిన విషయం అతనితో చెప్పింది. నఫ్తాలీయులలోను, జెబూలీయులలోను పదివేలమంది మనుష్యులను తాబోరు కొండ దగ్గరకు తీసుకొని రమ్మంది. అక్కడికి దేవుడు యాబీను రాజు సేనాధిపతి సీసెరాను అక్కడికి తీసుకొని వచ్చి అతని చేతికి అప్పగించబోతున్నాడని చెప్పింది. బారాకు వెళ్తానన్నాడు గాని "నీవు నాతో కూడా వస్తేనే వెళ్తానన్నాడు". లేకపోతే వెళ్ళనని కూడా చెప్పాడు. దెబోరా స్త్రీ అయినా గొప్ప సైన్యము, రధాలు కలిగిన శూరులతో యుద్ధానికి భయపడక వస్తానన్నదిగాని "అయితే నీకు ఘనత కలుగదు. యెహోవా ఒక స్త్రీ చేతికి సీసెరాను అప్పగిస్తాడ"ని చెప్పింది. ధైర్యంగా అతనితో కూడా వెళ్ళింది. బారాకు, దెబోరా 'తాబోరు' కొండమీదికి వచ్చారని తెలియగానే సీసెరా తన గొప్ప సైన్యాన్ని, తొమ్మిది వందల ఇనుప రధాలను తీసుకొని వారి మీదకి యుద్ధానికి వచ్చాడు. దెబోరా వాళ్ళని చూచి ఎంతో ధైర్యంగా "లెమ్ము, యెహోవా నీ చేతికి ఈ రోజే సీసెరాను అప్పగిస్తున్నాడు. యెహోవా నీకు ముందుగా బయలుదేరును కదా" అని బారాకుకు ధైర్యం చెప్పి, ప్రోత్సాహించి ముందుకు పంపింది. బారాకు వాళ్ళని హతం చేయడానికి యెహోవా సీసెరాను, అతని సేనను, రధాన్ని కలవరపరచగా సీసెరా, భయంతో, కంగారుగా తన

రథం దిగి కాలినడకనే పారిపోయాడు. (న్యాయా 4:15) సీసెరా పారిపోగానే బారాకు వారి రథాన్ని, సర్వసేనను కత్తితో కూల్చి వేశాడు. ఒక్కడైనను మిగలలేదు (16వ).

సీసెరా మాత్రం పారిపోతూవుంటే హెబెరు భార్య అయిన "యాయేలు" అతనిని ఎదుర్కొని భయపడకుండ తన గుడారంలోకి రమ్మని అతని పిలిచి ఎవరికి కనబడకుండా గొంగళితో అతని కప్పింది. అతడు దాహానికి కొంచెం నీళ్ళిమ్మని అడిగినపుడు ఆమె అతనికి పాలు అందించింది. ఎవరైనా లోపలికి వచ్చి ఇక్కడెవరైనా ఉన్నారా అని అడిగితే లేరని చెప్పమని చెప్పి గాఢ నిద్రపోయాడు సీసెరా. అతడు బాగా నిద్రపోయిన తరువాత యాయేలు ఒక గుడారపు మేకు తీసుకొని, సుత్తెతో తలమీద కొట్టగా అది అతని కణత లలో దిగి అక్కడనే సీసెరా చనిపోయాడు. బారాకు సీసెరా కొరకు వెదకుతు ఉన్నప్పుడు యాయేలు అతని ఎదుర్కొని నీవు వెదుకుచున్న మనుష్యుని నేను చూపిస్తాను రమ్మని అతని పిలిచి తన గుడారములోకి తీసుకొనిపోయింది. అక్కడ సీసెరా చచ్చి పడివున్నాడు. ఆ తరువాత కానాను రాజైన యాబీనును కూడా ఇశ్రాయే లీయులు చంపారు. అప్పుడు దెబోరా, అబీనోయాము కుమారుడైన బారాకు కలిసి, సంతోషంగా కనానీయులను చంపడంలో ఏవిధంగా యెహోవా వారికి సహాయం చేశాడో, ఏవిధంగా వారు యుద్ధము చేసారో అంతా చక్కగా గానం చేశారు.

దెబోరా, స్త్రీ అయినా ఇంత గొప్ప యుద్ధానికి ఆమె వెరువక ముందుకు సాగిపోయిందంటే అది కేవలము దేవుని బలమే! దేవునితో ఆమెకున్న సహవాసము – ఆమె దేవుని స్వరాన్ని, ఆయన మాటలను వినడానికి తోడ్పడింది. అంతేకాక ఆయన చిత్తాన్ని తెలుసుకొని నడుచుకోవడానికి ఆస్కారమయింది. దేవుని ప్రేమించి ఆయన మాటకు లోబడి యుండడం నేర్చుకొంది. అందుకే ఆమె పాడిన పాటలో దేవుని ప్రేమించువారు బలముతో ఉదయించు సూర్యునివలె ఉందురు(6:31) అని పాడగలిగింది. ఆయన యందు విశ్వాసంతో ముందుకు సాగింది.

యెహోవా సీసెరాను అప్పగించిన దినము ఇదే. యెహోవా నీకు ముందుగా బయలుదేరును గదా(4:41) అని విశ్వాసంతో, ధైర్యంతో చెప్ప గలిగింది. దేవుని యందు ఆమెకున్న భయభక్తులు, విశ్వాసము, విధేయత ఆమె దేవుని చిత్త ప్రకారం నడవడానికి తోడ్పడ్డాయి. ఆమె ఆ విధంగా నడిచినందువల్ల మంచి ప్రవక్తిగా, న్యాయాధిపతిగా, యుద్ధ సమయాల్లో జ్ఞానయుక్తంగా ధైర్యంగా ముందుకు పోగలిగే ధైర్యశాలిగా దేవునికి మహిమ తేగలిగింది. స్త్రీలు అయినా దెబోరాలాంటి గుణాలు కలిగి వుంటే బలముతో ఉదయించు సూర్యునివలె వుండి గొప్ప కార్యాలు చేయగలము. అవిధంగా ఉండడానికి ప్రయత్నించుదము గాక!


## ఇంటర్నెట్‌లో తెలుగు బైబిల్

**మీరు ఎక్కడున్నా సరే, మీ స్మార్ట్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్‌లలో తెలుగు బైబిల్ చూడవచ్చును. అంతేకాక తెలుగు-ఇంగ్లీషు ప్యారలల్ బైబిల్, తెలుగు ఆడియో బైబిల్, తెలుగు బైబిల్ ఎన్‌సైక్లోపీడియా, తెలుగు ఆడియో, వీడియో పాటలు, తెలుగు పాటల రచనలు, అద్భుత సాక్ష్యములు, తెలుగు క్రైస్తవ సినిమాలు, బైబిల్ వాల్‌పేపర్స్, తెలుగు క్రైస్తవ పుస్తకములు, క్రైస్తవ వివాహ వేదిక, మీ ప్రార్థన అవసరతల కొరకు ప్రార్థనా గది... ఇంకా మరెన్నో మీ కోసం... నేడే దర్శించండి...**

**www.onlinetelugubible.net**

# అభివృద్ధి

నేడు ప్రపంచమంతా లోక సంబంధమైన అన్ని విషయాలలో అభివృద్ధి పొందుతుంది అని ప్రతి ఒక్కరికి తెలుసు. ఔను, శాస్త్రీయంగా (సైన్‌టిఫికల్లీ) అన్ని రంగములలో అభివృద్ధి చెందుచున్నదని నిస్సందేహముగ చెప్పవచ్చును. 200సం. క్రితం ఉన్న ప్రపంచానికి ఇప్పటి ప్రపంచానికి ఎంతో వ్యత్యాసం ఉంది. అప్పటి ప్రయాణ సాధనాలు వేరు, ఇప్పటి ప్రయాణ సాధనాలు వేరు. అప్పుడు దక్షిణ భారత దేశం నుంచి 2 వేల మైళ్ళు కూడాలేని కాశీపట్టణానికి (కలకత్తా) వెళ్ళి రావడానికి కొన్ని సం.లు పట్టేది. అందుకే కాశీకి పోయిన వారు కాటికి పోయినట్లే అనే సామెత కూడ పుట్టింది. ఇప్పుడు మద్రాసులో ఉదయం టిఫిన్ చేసి విమానంలో కాశీకి పోయి మధ్యాహ్న భోజనానికి తిరిగి మద్రాసు చేరవచ్చు. అసలు ఒక రోజులో ప్రపంచాన్నే చుట్టి రావచ్చు. చంద్ర మండలానికి అంగారక గ్రహాలకి వెళ్లే అంతరిక్ష నౌకలలో అయితే ఒక రోజుకి ఎన్నోసార్లు భూమిని చుట్టి రావచ్చు. మనిషి సుఖముగా జీవించడానికి ఎన్నో ఆధునిక సౌకర్యాలు కనుగొన్నారు. ఫోన్‌లు, టి.వి.లు కంప్యూటర్స్, మెడికేషన్ చాలా ఇంప్రూవ్ అయినవి. ఆధునిక యంత్రాల వలన జీవన విధానం చాలా మెరుగు పరచబడినది. అయితే వీటి అన్నిటి వల్ల ప్రపంచం అభివృద్ధి చెందినది అనుకుంటున్నాము! కానీ నిజంగా చూస్తే హడావుడే గాని మనుష్యులలో అభివృద్ధి ఏమీ కనబడుట లేదు. మానవ జాతి యొక్క నైతిక విలువలు నాగరికత పేరుతో అనాగరికతలోనికి దిగజారిపోతున్నాయి. మానవుడు సుఖముగా జీవించటానికి కనుగొనబడిన అత్యాధునిక సాధనములు ఏవీ కూడ మనిషికి సుఖశాంతులను ఇవ్వకపోగా, ధనాపేక్ష, డంబము వంటి దుర్గుణాలు, హెచ్చయినవి! అశాంతి ప్రబలిపోయింది. అక్రమము విస్తరించింది. మొత్తంగా చెప్పాలంటే అక్రమమే క్రమమైపోయింది...అభివృద్ధి చెందినవి, చెందుతున్నవని చెప్పబడే దేశాలలోకి వెళ్ళి చూస్తే వారి కట్టడములు ఎంత ఎత్తుకు మేఘాలలోకి దూసుకు వెళ్తున్నాయో వారి నైతిక విలువలు అంత క్రిందకి దిగజారిపోయినట్లుగా కనబడుతుంది. అట్లాగే ఈనాడు మనుష్యులు ధనార్జనే ధ్యేయముగా కోట్ల కొలది ఆస్తులు సంపాదిస్తున్నారు. ఆస్తులు సంపాదించడానికే తమ బిడ్డను చదవిస్తున్నారు. ఆనాడు 'కోటి విద్యలు కూటి కొరకే'. మరి ఈనాడు? 'కోట్ల కొరకే కోటి విద్యలు' పోనీ ఇదే అభివృద్ధి అనుకుందాము. ఈ విధమైన అభివృద్ధిలో కనబడుతున్న కుటుంబంలో గాని, వ్యక్తులలో గాని, నిజమైన సంతోష సమాధానాలు మచ్చుకైన కనబడవు. "ఒకడు సర్వలోకమును సంపాదించి వాని ప్రాణమును పోగొట్టుకొనిన వానికి ఏమి ప్రయోజనము" అని యేసు ప్రభువు సెలవిచ్చారు. అదే విధంగా మిద్దెలు, మేడలు, ఆస్తులు, భూములు సంపాదించి సంతోషముగా కడుపార ఆహారము భుజించి, కంటినిండ నిద్రపోలేని జీవితం కూడ వ్యర్థమే. నిజమైన అభివృద్ధి దేవుని ఆశీర్వాదము వలన లభిస్తుంది. మరియు దేవుడు ఒకనికి ధన ధాన్య సమృద్ధి ఇచ్చి దాని యందు తన భాగము అనుభవించుటకును, అన్నపానములు పుచ్చుకొనుటకును తన కష్టార్జితమందు సంతోషించుటకును, వీలు కలుగజేసిన యెడల అతనికి ఆ స్థితి దేవుని ఆశీర్వాదము వలన కలిగినదనుకొనవలెను. అట్టి వానికి దేవుడు హృదయానందము దయచేసియున్నాడు (ప్రసంగి 5:19)

అన్నపానములు పుచ్చుకొనుటకంటెను తన కష్టార్జితము చేత సుఖపడుట కంటెను నరునికి మేలు కరమైనదేదియు లేదు. ఆయన సెలవు లేకుండా భోజనము చేసి సంతోషించుట ఎవరికి సాధ్యము? (ప్రసంగి 2:24-25) కనుక ఆస్తులు సంపాదించుకొనుటలోను, విద్య సంపాదించుకొనుటలోను, పదవులు సంపాదించు కొనుటలోను, కనబడే అభివృద్ధి నిజమైన అభివృద్ధి కానే కాదు ఎందుకనగా వీటి వలన ప్రపంచంలో అవినీతి అక్రమము ప్రబలి మానవుడు నైతికంగా దిగజారిపోయి అశాంతిలో జీవిస్తు న్నాడు. నిజమైన సుఖశాంతులు ప్రసాదించేదే అభివృద్ధి. ఈనిజమైన సంతోషం దేవుని వలనే కలుగుతుంది. అదే నిజమైన అభివృద్ధి అదే నిజమైన ప్రగతి. ఇది దేవుని తోడ్పాటు వలన కలుగుతుంది. అందుకే దేవుని వాక్యములో దేవుడు తోడుగా గల జనులు ధన్యులు అని వ్రాయబడి వుంది.

# సాక్ష్యము

నా తండ్రి పాదర్తి వెంకటేశ్వర్లుగారు, తల్లి ప్రమీల. మేము వైశ్యులము. మా అమ్మ తన చిన్నతములోనే యేసు ప్రభువును నమ్మి బాప్తీస్మము తీసికొని ఆయన కొరకు స్థిరముగా సాక్షిగా యుండినది. నేను చిన్నతనము నుండి దైవభక్తిలో జీవించాను. పండుగలు, పూజలు చేయటంలో మక్కువ. మానాన్న గారితో కలిసి సాయిబాబా గుడికి వెళ్ళేదానను. నా చెల్లెలు పేరు సంధ్య తమ్ముని పేరు చంద్ర. చంద్రకి 4వ సంవత్సరముల వయస్సులో 'ఫిట్సు' వచ్చాయి. మా అమ్మ ప్రార్ధన చేసింది. తగ్గిపోయాయి. కాని డాక్టర్లు 5సంవత్సరాలదాక మందులు వాడాలి, ఆ మందులు కూడా మెదడు మీద పనిచేస్తాయి అని చెప్పారు. అప్పటినుండి అమ్మ పూర్తిగా యేసుప్రభువు మీద విశ్వాసంతో ఆయనకు సాక్షిగా జీవించ నారంభించింది. మా అమ్మ నాతో ఎక్కువగా యేసు ప్రభువు మన పాపముల కొరకు ఈ లోకానికి వచ్చి, రక్తంకార్చి, సిలువలో మరణించి, తిరిగి మృత్యుంజయుడై లేచిన దేవుడు అని చెప్పేది. అమ్మ ప్రతిరోజు సాయంకాలం రేడియోలో వాక్యమును వింటూ మమ్ములను కూడా వాక్యము వినమని చెప్పేది. నేను 10 చదివేటప్పుడు ఏ.బి.యం. హైస్కూలులో యూత్ రిట్రీట్‌కు హాజరయి ప్రభువును నా స్వరక్షకునిగా స్వీకరించాను. అప్పటినుండి విగ్రహారాధన మానివేసాను. చర్చికి పోవటానికి మా తండ్రి సమ్మతించనందున ట్యూషన్‌కి అని చెప్పి చర్చికి గాని, యూత్ మీటింగ్స్‌కి వెళ్ళేదానను. హైస్కూలు చదువు అయిపోయింది. ఇక వివాహ విషయం వస్తుంది. కనుక ప్రభువు నెరుగని వారిని వివాహం చేసికోవటం ఇష్టంలేక వైద్యవృత్తి అయితే సేవ చెయ్యటానికి వీలుంటుంది అని మెడిసిన్ చదవాలని నిశ్చయించుకొన్నాను. కాలేజిలో బై.పి.సి గ్రూపులో సీటు కొరకు ప్రభువును ప్రార్ధించాను. నేను తెలుగు మీడియంలో చదివాను. నాకు ఇంగ్లీషు మీడియంలో సీటు వచ్చింది. అది చాలా కష్టమైన విషయం. మామూలుగానే బై.పి.సి కష్టమయిన కోర్సు ఇంక ఈ ఇంగ్లీషులో చదవాలంటే ఎంత కష్టం అనుకొన్నాను. ప్రభువును ప్రార్ధించటం ప్రారంభించాను. ఇప్పుడు బై.పి.సి.లో సీటు ఇచ్చిన దేవుడు మెడిసిన్‌లో కూడ సీటు ఇస్తాడు అని నమ్మాను. బైబిలు చదవటం నాకు అతి ప్రియమైన విషయం. ఎక్కువగా బైబిలు చదివేదానను. బై.పి.సి.లో ఇంగ్లీషు మీడియంలోనే ప్రభువు కృప వలన యూనివర్శిటీలో డిస్టింక్షన్‌లో ఇంటర్ పాసయ్యాను.

మెడిసిన్ కొరకు నా మొదటి ప్రయత్నం ఫలించలేదు. డబ్బు కడితే సీటు తెప్పిస్తామని చాలామంది చెప్పారు. నేను ప్రభువు చిత్తము కొరకు వేచి ఉండాలని బియస్సీలో చేరాను. ఆ సంవత్సరమే గవర్నమెంటు సీటు వచ్చింది. ఈ గవర్నమెంటు సీటు నాకివ్వటానికే ప్రభువు నాతొలి ప్రయత్నం ఫలింపచేయలేదని గ్రహించాను. దేవుడు నాకు సీటు ఇచ్చే సమర్ధుడని నమ్మి నేను మొదటి సంవత్సరము పరీక్షలు వ్రాయలేదు. నాకు 550 ర్యాంకు వచ్చింది. అదే ర్యాంకు వచ్చిన వారు 100 మంది ఉన్నారు. సీట్లు ముగిసిపోయాయి. నేను నిరాశ చెందాను. నాయన ఇంకా ప్రభువును నమ్ముకోలేదు. 'అమ్మా ! దేవుడిలా చేశాడేంటి?' అని అమ్మని అడిగాను అమ్మ ధైర్యం చెప్పింది. నేను ప్రార్ధిస్తూనే ఉన్నాను. నా బంధువులు నన్ను ఎగతాళి చేస్తూనే ఉన్నారు. ఎవరో వచ్చి విజయవాడలో మెడిసిన్ కాలేజి ఉంది. ఫోను చెయ్యమన్నారు. అప్లికేషన్ కొరకు వ్రాశాము. అమ్మ దర్శనములో ఏలయనగా ఆకాశ పక్షులు సమాచారము కొనిపోవును. రెక్కలు గలది సంగతి తెలుపును అని చూసింది. ఎవరూ ఫోను చెయ్యరు. నీకు సీటు అదే వస్తుంది అని అమ్మ చెప్పింది. అలానే విజయవాడ సిద్దార్ధ మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. సంవత్సరానికి 7,500 మాత్రం చెల్లించాల్సి ఉంది. చాలాకాలంగా నా స్నేహితురాలు ఉండేది. ఆమెకు తిరుపతిలో సీటు వచ్చింది.నేను చాలా బాధపడ్డాను. తర్వాత నా ఆత్మీయ జీవితంలో ఎదుగుదలకై ప్రభువు మాకు ఎడబాటు కలుగజేసాడని తెలుసుకొన్నాను ఆ అమ్మాయి

బ్రాహ్మణురాలు చాలా నీతిగలది. అయినప్పటికి యేసు నెరుగదు ఈ లోకములో నీతి దేవుని రక్షణను అను గ్రహించదు కదా ! విజయవాడ వెళ్ళేటప్పుడు నాన్న ఎన్నో హెచ్చరికలు చేశాడు. చూడు మీ అమ్మ యేసును నమ్ముకొని ఎన్ని కష్టాలు పడుతుందో! నీ వివాహము జరిగే విధంగా నీవు విజయవాడలోనైనా తిన్నగా ఉండు అన్నాడు. కావలిలో ప్రభువు బిడ్డలు విజయవాడలో నాకు విశ్వాసి అయిన స్నేహితురాలు దొరికేటట్లు ప్రయత్నించమన్నారు. వాళ్ళు ప్రార్థించారు. అటువంటి స్నేహితురాలి కొరకు నాలుగు నెలలు వేచి ఉన్నాను. నేను మాత్రం బెడ్డింగ్ క్రింద బైబిలును దాచియుంచి రాత్రులు అందరు నిద్రపోయిన తర్వాత చదువుకొనేదానను. హాస్టల్‌లో కర్నూలు నుండి వచ్చిన శ్రీదేవీ ఉన్నది. ఒకసారి మా అమ్మ నా దగ్గరకు చూడవచ్చింది అప్పుడు శ్రీ దేవీ మీ అమ్మ బొట్టు పెట్టుకోలేదేమని అడిగింది. మా అమ్మ నేను యేసుప్రభువును అంగీకరించామని చెప్పాను. కాని శ్రీ దేవీ నాలాగనే బైబిలును దాచి చదువుతున్నదని తెలిసికొని ఇద్దరం కలిసి ప్రభువు ప్రార్ధనలో కలుసుకొనే వారము. శ్రీ దేవీ బ్రాహ్మ ణుల అమ్మాయి. చిన్నతనము నుండి ప్రభువు నెరిగి, సినిమా లు కూడ ఎన్నడు చూడలేదు. ఆమెనుబట్టి నాకు ధైర్యము కలిగింది. ఇద్దరం కలసి చర్చికి వెళ్తుండేవారము. స్టూడెంట్సు అందరూ సాయంకాలం షికారుకు వెళ్తే మేమి ద్దరం 'రూతు' ఆంటీ దగ్గరకు వెళ్ళి ప్రభువులో బల పడేవారము. తర్వాత మమ్ములను మెయిన్ హాస్టల్‌కు మార్చారు. అప్పటికి మేము యేసు బిడ్డలమని అందరికి తెలిసిపోయింది. కనుక ప్రతిరోజు హాస్టల్‌లో కుటుంబ ప్రార్ధన పెట్టేవాళ్ళము. విద్యార్ధినుల మధ్య ఎక్కువ పరిచర్య ప్రారంభించాము. పుట్టుకతో **క్రైస్తవులుగా** ఉండిన విద్యార్ధి నులు అంత చురుకుగా సేవలో పాల్గొనక పోయినా, కొందరు **హైందవులు** ఎగతాళిగా మాట్లాడినా, ప్రభువులో మేమిద్దరము బహుగా బలపడినాము. మూడవ సం॥లో మంచి శుక్రువారము కూడికలో స్పర్జన్ **రాజుగారు** ప్రసం గించారు. బాప్తీస్మము తీసికోవాలని గాఢమైన ఆకాంక్ష. కాని బాప్తీస్మము తీసికొంటే బొట్టు పెట్టుకోకూడదు. బొట్టు పెట్టు కోకపోతే తండ్రితో చిక్కులు. సువార్తికునితో చర్చించాను. బాప్తీస్మము తీసికొనినా బొట్టుపెట్టుకో. ప్రభువు నీ హృదయము ఎరుగును అన్నారు.

బాప్తీస్మము తీసికొని ఒకరోజు బొట్టు పెట్టుకొన్నాను. నా అంతరంగములో నేను సమాధాన పడలేకపోయాను. బాప్తీస్మము అంటే బహిరంగ సాక్ష్యము. అట్లాంటప్పుడు 'బొట్టు' ఎలా పెట్టుకొంటాను? **సిరాజ్ వర్నన్**గారు మా ప్రొఫెసర్. ఆయన యింటికి బైబిల్ స్టడీకి వెళ్ళేవారము. నువ్వు మొదటి అడుగు ప్రభువు కొరకు వేస్తే ఆయన నీతో పది అడుగులు వేయిస్తాడు అని అన్నాడు. అప్పుడు బొట్టు తీసేసాను. కాలేజిలో అందరూ వింతగా చూసారు. ఎగతాళి చేసారు. రోమన్ కాథలిక్ నన్స్ అవుతారా? అన్నారు హల్లె లూయ అన్నారు. కాలేజిలో చేరి నప్పటినుండి నెలకి ఒక్కసారయినా కావలిలో ఇంటికి వెళ్ళేదానను. బొట్టు తీసేసిన తర్వాత ఆరు నెలలు వేళ్ళలేదు దసరా సెలవులు ఇచ్చారు. వారం రోజులు డిసైపుల్‌షిప్ ట్రైనింగ్ క్యాంప్‌కి వెళ్ళాను. అప్పుడు నా కోసం మా నాన్న విజయవాడ వచ్చాడు. ఆ రోజుల్లో యస్.టి.డి.లు, ఫోనులు విరివిగా లేవు. మా నాన్న విజయవాడ వస్తున్న సంగతి మా ఇంట్లో మా అమ్మకి, చెల్లెలికి తెలుసు. బొట్టులేని నా ముఖం మా నాన్న చూస్తే జరగబోయే పరిణామం ఊహించుకొని తల్ల డిల్లిపోయాను. ప్రార్థించటం ప్రారం భించాను. మా నాన్న మా హాస్టల్‌కి వచ్చినప్పుడుఅంతా తెలిసిపోయింది. ఉదయం నుండి సాయంకాలందాక ఆటోలో నా కోసం విజయ వాడలోని చర్చీల్లో మీటింగులు అన్ని వెదకి సాయంకాలం 6 గంటలకు ఓ మీటింగులో నన్ను పట్టుకొన్నారు. హాస్టల్‌కి తీసికొనివచ్చి బట్టలు సర్దుకో అన్నారు. ఇద్దరం కావలివచ్చే బండిఎక్కాము. నా తండ్రి బహు దుఃఖములోను వ్యధలోను ఉన్నారు. ట్రైన్‌లో ఆయన వాకిలి దగ్గర నిలుచున్నారు. ఆయన ఆ దుఃఖములో **కృష్ణలో దూకుతారేమోనని** భయపడ్డాను. **ప్రభువును ప్రార్ధిస్తూ** కూర్చున్నాను. ఇంటికి వచ్చిన తర్వాత పిల్లలందరిని నాశనం చేశావని అమ్మమీద కోప్పడ్డారు. రాత్రంతా నిద్రపోలేదు. తెల్లవారింతర్వాత తెల్లవారి బొట్టు పెట్టుకోకపోతే నా శవం చూస్తావని నాతో చెప్పి బయటకి వెళ్లిపోయారు. ఇంట్లో మా అమ్మని, నన్ను ఆదరించే వాళ్ళులేరు. ప్రార్ధన చేశాము. మూడురోజులు

పూర్తి టెన్షన్ తర్వాత కొంచెం నెమ్మది కలిగింది. చిన్నగా మా నాన్నను ఒప్పించి విజయవాడ వచ్చాను. కొన్ని నెలలు రూంలో నుండి బయటకు రాలేదుకాని నిదానంగా చర్చికి వెళ్ళటం ప్రారంభించాను. పరవస్తు చిన్నయ్యగారి మీటింగులు విజయవాడలో జరుగుతున్నాయి. నేను నా స్నేహితురాలితో కలసి వెళ్ళాను. నా ప్రక్కన ఓ సహోదరి కూర్చున్నది ఆమె మా యోగక్షేమాలు అడిగినది. ఆమె వైశ్యురాలు యేసుని నమ్ముకొనినది. భర్త అసిస్టెంటు ఇంజనీరు కాపురం ఇబ్రహీంపట్నం. ఆమెకు ఆడపిల్లలు లేరు. అందువలన నన్ను ఆమె వారింటికి తీసికొనివెళ్ళి తర్వాత కాలములో చాలా ఆదరించింది. పరిచయము పెరిగిపోయింది.

మెడిసిన్ పూర్తిచేసి కావలి వచ్చాను, నా వివాహము విషయం నాతండ్రి బహుగా కృంగిపోయాడు. యేసు విశ్వాసి మరలా వైశ్యకులస్తుడు. ఎక్కడ నుండి వస్తాడు? అదే ఆలాపన. ఇంకను పెండ్లి బ్రోకర్లు ఎక్కువగా రావటం ప్రారంభించారు. పెండ్లిలో మాత్రం హిందువులుగా ఉండి తర్వాత ఎలాగయినా ఉండవచ్చును అని ఇంకా ఎన్నో మతంలో రాయితీలు కల్పిస్తామన్నారు. చర్చిలోనే పెండ్లి జరిపిస్తామన్నారు. నేను నెల్లూరులో క్రిస్టియన్ హాస్పటల్‌లో పనిచేస్తున్నాను. రెండు సంవత్సరాలు గడచిపోయాయి. నాకు వివాహంకాదని నాతండ్రి నమ్మకము. డాక్టరు చదివి యేసు మతం తీసికొనిన వైశ్య యువకుడు ఎక్కడ దొరకుతాడని దిగులు. విజయవాడలో పరవస్తుగారి మీటింగులో కలసిన పార్వతమ్మ గారు ఒకరోజు మా యింటికి వచ్చారు. వాళ్ళ పెద్దబ్బాయి సతీష్ వరంగల్‌లో మెడిసిన్ పూర్తయింది అని నన్ను వివాహమునకు అడిగారు. అయినా మా అబ్బాయి కూడ ఒప్పుకుంటేనే అన్నారు. ఎందుకంటే వాళ్ళ అబ్బాయి డాక్టరు చదివిన వారిని వివాహము చేసికోవటానికి సుముఖముగా లేరు. చివరికి వివాహము నిశ్చయమైనది. మా తల్లిదండ్రులు మా కాబోయే అత్తమామలు కలసి ఇచ్ఛాపురంలోని వారి బంధువులకు వివాహము విషయము తెలియజేయుటకు ఇచ్ఛాపురం వెళ్ళారు. వెళ్ళిన మరునాడు బంధువులందరికి వివాహము విషయం తెలియచేసి ఇంటికి వచ్చినపుడు మా కాబోయే మామగారు చనిపోయారు. అందుకు ప్రత్యక్షసాక్షి అయిన మాతండ్రి ఈ జీవితం ఏపాటిది? విలువ ఎంత? అని ప్రభువునందు విశ్వసించి అప్పుడే అక్కడే బాప్తీస్మము తీసికొన్నాడు. 1996 అక్టోబరు 26న వివాహము నిశ్చయమైనది. కాని తుఫాను వలన శింగరాయకొండ వద్ద రైలు– రోడ్డు వంతెనలు తెగి ట్రాఫిక్ ఆగిపోయింది. 26న వివాహము నిశ్చయించుకొనిన వారు చాలామంది వాయిదా వేసికొన్నారు. మా బంధువులు చాలా మంది ఫోను చేస్తున్నారు. వివాహము జరుగుతుందా అని ఇచ్ఛాపురం నుండి వచ్చిన పెండ్లివారి బస్సు శింగరాయకొండలో ఆగిపోయింది. క్రొత్తగా కట్టిన వంతెనమీద వాహనములకు అనుమతి ఇవ్వలేదు. కావలిలో అందరు ఈ వైశ్యక్రైస్తవ వివాహము ఎలా జరుగుతుందో చూడాలని పట్టణమంతా చూస్తున్నారు. కల్యాణమండపములో దేవుని పాటలు పాడుతారా? వాక్యము చెప్పుతారా? ఇంతలో ఒంగోలు పోలీసు సూపరింటెండెంటు క్రొత్తగా కట్టిన వంతెన వద్దకు వచ్చారు. ఆ రాత్రి ఆయన మొట్టమొదటిగా ఇచ్ఛాపురం పెండ్లివారి బస్సును ఆ క్రొత్తబ్రిడ్జిమీద ప్రయాణం చేసిన మొదటి వాహనముగా వదిలారు.

వివాహము ఘనంగా జరిగింది. తర్వాత నా భర్త నేను బెంగుళూరులో పోస్టు గ్రాడ్యుయేట్ చదివి వచ్చాము. 2002లో కావలి వచ్చాము. ఒక ఇల్లు తీసికొని పాస్టరు గమలియేలు గారి ప్రార్థన ద్వారా 'ఉషా నర్సింగ్ హోమ్' ప్రారంభించాము. ఇప్పుడు మాకిద్దరు సంతానము. బాబు, పాప. ప్రాక్టీసు బాగా నడుస్తుంది. ప్రతి కేసును ప్రభువు దగ్గరకు తీసికొని వెళ్ళాము. మా జీవితాలను అనేక ఇబ్బందులలో శ్రమలలో ఆదుకొని సంతోష సమాధాన ములను మా హృదయములలో స్థాపించిన ప్రభువైన యేసునకు వందనములు స్తోత్రములు కలుగునుగాక. ఆమెన్!

**మీరు ఒక గొప్ప సాక్ష్యము కలిగి ఉండ వచ్చు. మీ సాక్ష్యము ద్వారా కొంతమంది మారవచ్చును లేదా విశ్వాసములో బలపడవచ్చు. అటువంటి గొప్ప సాక్ష్యములు మాకు పంపించండి. మేము వాటిని ప్రచురిస్తాము.**

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

విద్యను అమ్ముతున్న కాలంలో విద్యాదానం చేస్తున్న

# I.E.R.F. మిషన్ విద్యా సంస్థలు

(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన సంస్థ)

కృపాదానంగారి వీధి, క్లాపేట, 6వ లైను, ఒంగోలు

బీద బడుగు వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు గొప్ప సదవకాశం. త్వరపడండి I.E.R.F. సంస్థ గత 40 సంవత్సరాలుగా పేద బడుగువర్గాల అభ్యున్నతి కొరకు విద్యారంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టి రెసిడెన్షియల్ స్కూల్‌తో సమానంగా విద్యను అందిస్తుంది. గత ఏడాది మా U.C.L.I. స్కూల్‌నందు 10వ తరగతిలో 95% ఉత్తీర్ణత. అంతమాత్రమే కాక ఈ సంస్థలో చదివిన వారికి దైవానుగ్రహం కూడా మెండుగా లభిస్తుందని చెప్పటానికి ఋజువు ఈ సంస్థలో చదివిన వారు అనేకులు విదేశాలలో (అమెరికాలో) ఉద్యోగం చేస్తూ ఉండటం గమనార్హం. ఈ విధంగా పేద బడుగు వర్గాల అభ్యున్నతిని సాధిస్తున్న I.E.R.F. సంస్థ గత 4 సంవత్సరాలుగా 1,2,3 తరగతులకు ఉచితముగా కాన్వెంట్ స్థాయిలో ఇంగ్లీషు బోధన మొదలుపెట్టింది. పై క్లాసుల వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇంగ్లీషు బోధన కలదు. టీచర్స్ ఇంగ్లీషు మాతృభాష అయిన ఇంగ్లండు దేశపు వారు కావటం ఇంకొక ప్రత్యేకత. మా స్కూలునందు ఎలిమెంటరీ పిల్లలు సైతం ఇంగ్లీషు మాట్లాడము గమనార్హం.

## మా స్కూలు ప్రత్యేకతలు

★ అన్ని తరగతుల విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం కలదు.

★ 1,2,3 తరగతులకు ఇంగ్లండ్ దేశపు యువతులచే ఉచిత ఇంగ్లీషు బోధన.

★ విద్యార్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం మరియు ఒక జత యూనిఫాం ఉచితంగా ఇవ్వబడును.

★ విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా ఉచిత హాస్టల్ సౌకర్యం కలదు.

★ కులమత సంబంధం లేదు ఎవరైనా బీదవారుగా ఉన్నవారు మా హాస్టల్‌లో చేరవచ్చును.

★ 1,2,3 తరగతులకు A/c Class Room సౌకర్యం కలదు.

★ ఎలిమెంటరీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ సదుపాయం మరియు ఫ్యామిలీ సపోర్టు కలదు.

★ స్కూల్లో చదువుతున్న పిల్లల తలిదండ్రులకు కష్టకాలంలో వైద్య, ఆర్థిక సహాయము కొరకు కృషి చేయబడును.

★ బాలికలకు ఉచితంగా G.N.M. నర్సింగ్, INTER శిక్షణ ఇప్పించబడును.

★ B.Sc. నర్సింగ్ వారికి స్వల్ప ఫీజులతో శిక్షణ.

★ 1 నుండి 10 వరకు అడ్మిషన్లు మే 6 నుండి మొదలగును. సీట్లు పరిమితం విచ్చేయండి.


మీ పిల్లల చక్కని భవిష్యత్ కొరకు, ఉన్నత విద్యాబుద్ధుల కొరకు, చక్కని క్రమ శిక్షణ కొరకు ఐ.ఈ.ఆర్.ఎఫ్. సంస్థలో చేర్పించండి.

సీట్లు పరిమితం కనుక ముందుగా సీటు రిజర్వ్ చేసుకొనవలెను.

ఇట్లు

**రెవ.డా॥ జోసఫ్ కొడవటికంటి**, కరస్పాండెంట్

సెల్ : 9676340371, 9704255416



# మదర్ తెరీసా

బ్రదర్ కె.సామ్రాట్

మిషనరీ సిస్టర్‌గా జీవితమంటే  కష్టతరమైనదే. ఆమె తన తల్లిని, అక్కను, అన్నను, స్నేహితుల్ని, బంధువుల్ని విడిచి వెళ్ళాలి. ఆమె 16 సం॥లు నిండినప్పుడు రెండు నెలలపాటు ప్రార్థించింది. మరో రెండు సంవత్సరాలు ధ్యానంలో గడిపి తనకు కలిగిన ప్రేరణ నిజమైనదని నిర్ధారించుకుని తన తల్లితో తన నిర్ణయాన్ని చెప్పింది. అప్పుడు తన తల్లి 24 గంటలు తన గదిలోనే ఉంది. బయటకు వచ్చి, 'నా చిట్టితల్లీ, నీ చేతిని దేవుని చేతిలో ఉంచి ఆయనతోనే నీ జీవితాన్ని సాగిస్తూ, క్రీస్తుకు అంకిత మవ్వాలని చెప్పింది'. ఆగ్నెస్ అన్న అయిన లాజర్‌కు ఉత్తరం వ్రాసింది. ఆయన ప్రతిఘటిస్తూ జవాబు వ్రాశాడు. నీవు నీ జీవితాన్ని అగాధంలో పడవేసు కుంటావా అని కోపంగా వ్రాశాడు. ఆగ్నెస్ కోపంతో తన అన్నకు జవాబు వ్రాస్తూ, నీవు నీ రాజుకు, రెండు మిలియన్ల ఆల్బేనియా ప్రజలకు సైనికాధికారిగా సేవ చేస్తున్నానని అను కుంటున్నావు. కాని, నేను సర్వలోకానికి రాజైన యేసుప్రభువు సేవకు వెళుతున్నానని వ్రాసింది. ఆ విధమైన జవాబు చదివిన తరువాత లాజర్ తన అభిప్రాయాన్ని మార్చుకున్నాడు.

దేవుని పిలుపు మేరకు మదర్ తెరీసా తన పరిచర్యను మొదలుపెట్టిన విధానాన్ని చూదాం. పాపంతో నిండియున్న ఈ ప్రపంచాన్ని పవిత్రపరచడానికి యేసుప్రభువు మానవునిగా జన్మించి, సాతాను కబంధ హస్తాలలో చిక్కుకొని పోయిన పాపాత్ములకు విముక్తిని ప్రసాదిస్తూ దైవప్రేమను, క్షమా గుణాన్ని లోకానికి చూపెట్టిన యేసుప్రభువు మాటలు గైకొను టకు ఆగ్నెస్ నిర్ణయం తీసుకుంది. 'నన్ను వెంబడించ గోరు వాడు తన్ను తాను ఉపేక్షించుకొని, ప్రతిదినము తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడించవలెను' (లూకా 9:23).

క్రీస్తు ప్రతినిధిగా, ప్రేమాభరితమైన ఆయన దివ్య రాజ్యాన్ని వివరించే రాయబారిగా, విశ్వప్రేమను చూపించే సేవికగా తన జీవితం పండిపోవాలన్న అచంచలమైన సంకల్పం ఆగ్నెస్‌ను విదేశానికి సిద్ధం చేసింది. 'లొరెంటో మఠకన్యల' కేంద్రస్థానం ఐర్లాండ్ దేశంలోని డబ్లిన్ నగరంలో ఉంది. అక్కడ వున్న మదర్ జనరల్‌తో ఇంటర్వ్యూ అయిన తరువాత అక్కడ కొంతకాలం మఠ జీవితానికి సంబంధించిన ప్రాథమిక సూత్రాలు, ఇంగ్లీషు భాష నేర్పి భారతదేశానికి పంపాలని నిర్ణయించారు. సెప్టెంబరు 25, 1928 రాత్రి చర్చిలో ఆమెకై వీడ్కోలు సభ ఏర్పాటు చేయబడింది. మరుసటి రోజు రైల్వే స్టేషన్‌లో సుమారు 100 మంది ఆమెకు వీడ్కోలు చెప్పారు. ఆనాటి ప్రయాణంలో తన తల్లి, అక్క తనతో రైలులో ప్రయాణ మయ్యారు. తన స్నేహితుల్ని, సంఘములోని వారిని విడిచి వచ్చేటప్పుడు తను బాధతో వారికి వీడ్కోలు చెప్పింది. ఆగ్నెస్ వెళ్లినప్పుడు కాథలిక్ మిషన్స్ అనే పత్రికలో ఇలా వ్రాయ బడింది. 'పరిశుద్ధుడైన పేతురు వెంటనే తన వలలను విడిచి ప్రభువును వెంబడించిన రీతిగా ఆగ్నెస్ తన పుస్తకము లను వదలి దేవుని వెంబడించుటకు సిద్ధపడింది. ప్రతి ఒక్కరు ఆశ్చర్యపడ్డారు. ఎందుకంటే క్లాసులో ఆమే ఫస్ట్. అందరి మన్ననలు పొందేది. అందరితో పొగడబడేది. చర్చి బాలికలం దరిలో ముందుంటూ పాటలు పాడుటలో ఆమెలేని లోటు తీరనిది మరియు పూడ్చలేనిది. ఆమె వెళ్ళేటప్పుడు ఆమెకు వీడ్కోలు చెప్పటానికి వచ్చిన వారంతా కంటనీరు పెట్టు కున్నారు'. అంత చిన్న వయసులో ఎంత మంచి అభిమానాన్ని సంపాదించుకుంది.అక్కడ నుండి ఆగ్నెస్ తల్లి, అక్కతో జాగ్రెబ్ అనే పట్టణంలో మూరు వారాలు వుంది. లొరెటో సిస్టర్స్ సంస్థలో చేరటానికి యుగోస్లోవియా దేశానికి చెందిన 'బెటికా' అనే మరో అమ్మాయి ఆగ్నెస్‌తో కలవనుంది. వారిద్దరూ

ఆస్ట్రియా, స్విట్జర్లాండు గుండా ఫ్రాన్సు దేశానికి వెళ్లి అక్కడ నుండి లండన్ చేరుకుని ఐర్లాండు దేశములోని డబ్లిన్ వరకు ఓడలో ప్రయాణమయ్యారు. ఆగ్నెస్ తన తల్లికి, అక్కకు వీడ్కోలు చెప్పింది. ఆనాడు విడిపోయిన ఆమె తల్లి, అక్కలను వారి జీవిత కాలములో చూచుకొనే అవకాశం ఉండదని వారికా రోజు తెలియదు. ఆగ్నెస్ తల్లి 1972లోను, అక్క 1974లోను చనిపోయారు. వారు ఉత్తరాల్లో ప్రస్తావిస్తూ ఆగ్నెస్ తల్లి ఈ లోకంలో జీవించగా చూచుకొనక పోయినా యేసుప్రభువు సమక్షంలో కలుసుకుని ఆనందిస్తాము అనే నిరీక్షణ కలిగి వున్నట్లు వ్రాసేవారు. 1910లో ఆగ్నెస్ పుట్టిన దగ్గర్నుండి ఆమె తల్లి ఆమెను నడిపించి ముందుకు తీసుకుని వచ్చింది. కాని ఇప్పుడు ఆగ్నెస్ తనంతట తానుగా జీవించాలి.

ఆగ్నెస్, బెటికా డబ్లిన్ నగరం చేరగానే మదర్ సుపీరియర్, మరిద్దరు లొరెటో సిస్టర్స్ వారిని కలుసుకున్నారు. మదర్ సుపీరియర్ ఇంటర్వ్యూ అయిన తరువాత వారి శిక్షణ మొదలైంది. ఇండియాలో ఉండి వచ్చిన మదర్ యం.బోర్గియా ఇర్విన్ ఇంగ్లీషు బోధించుటకు నియమించబడ్డారు. ఒకరోజు మదర్ ఇర్విన్ ఆగ్నెస్ విషయంలో ఈ క్రింది విధంగా ఆలోచిస్తుంటే ఆగ్నెస్ గమనించింది. ఈ గోన్షా బొయావు ఆగ్నెస్ ఇంత చిన్నగా పీలగా వుంది. ఈమె కష్టపడి పని చేయగలదా? ఈమె తన అభిప్రాయాన్ని అలాగే పట్టుకుని ఉంటుందా? కక్షపెట్టుకోకుండా ఉండగలదా? గట్టిగా నిలబడగలదా? ఈమె తప్పుల్ని పెద్దగా చేస్తుందా? లేక వాటిని తేలిగ్గా విసరి పారేయగలదా? అందరితో కలసి మెలసి వుండగలదా? అందరితో ఆనందంగా గడపగలదా? ఇప్పుడే మొదలైంది, ఇంకా చాలా దూరం వెళ్ళాలని, ముందు ముందు ఎంతో నేర్చుకోవాలిగదా అనుకుంది. ఆమె పై విధంగా అనుకున్నవన్నీ ఆగ్నెస్ పసికట్టింది. దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించి అదే ప్రార్థన ఇంగ్లీషులో చేయడానికి ప్రయత్నించింది. ఎంతో విశ్వాసంతో ప్రార్థన చేశారో–ఆగ్నెస్, బెటికాలు ఇండియాకు వెళుతున్నారు. నవంబరు 1929 రెండవ వారంలో వారి ప్రయాణం ఓడలో ప్రారంభమైంది. సముద్ర ప్రయాణం చాలా కష్టతరమైనది. ఆరు వారాలకు శ్రీలంక దేశంలోని కొలంబో నగరానికి చేరుకున్నారు. అక్కడ నుండి మద్రాసు నగరానికి వచ్చారు. ఇండియా దేశంలో వారు కాలుమోపారు. ఎక్కడ చూసినా పేదరికం. ఆగ్నెస్ తన జీవతంలో ఎన్నడూ ఊహించని పేదరికాన్ని చూసింది. జనవరి 6, 1929న వారు కలకత్తా నగరానికి చేరారు. ఆగ్నెస్ తను అనుకున్న బెంగాల్ ప్రావిన్స్‌కు చేరుకుంది. లొరెటో సిస్టర్స్ వారిని కలకత్తాలోని లొరెటో కాన్వెంట్‌కు తీసుకొచ్చారు. వారక్కడ చర్చికి వెళ్లి సురక్షతమైన ప్రయాణము దయచేసినందుకు యేసుప్రభువుకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించారు. వారక్కడ వారం రోజులుండి డార్జిలింగ్‌కు బయలుదేరారు. క్రిక్కిరిసి అల్లరిగా వున్నరైలు మూడవ తరగతి పెట్టెలో ప్రయాణిస్తున్నారు. రైల్లో కొందరు వీరిని చూసి మీరు ఎక్కడ నుండి వచ్చారు? ఎక్కడకు వెళ్తున్నారు? మీరు వేసుకున్న బట్టలు చాలా బాగున్నాయి అని సంభాషిస్తుంటే ఆగ్నెస్‌కు యోహాను సువార్తలోని 1:47 వాక్యం గుర్తుకు వచ్చింది. యేసుప్రభువు నతనియేలు తన వద్దకు వచ్చుట చూచి ఇదిగో యితడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదని అతని గూర్చి చెప్పెను. అదేవిధంగా ఆగ్నెస్ తనతో ఎంతో కుతూహలంగా ప్రయాణిస్తున్న భారతీయులను చూసి అనుకుంది, వారియందు ఏ కపటము లేదని. ఎంతటి సంతోషము. ఎంతగొప్ప భాగ్యమును ప్రసాదించిన దేవునికి వందనములు అనుకున్నది. ఇండియాకు కలకత్తా రాజధానిగా 1912 వరకు ఉన్నప్పుడు, డార్జిలింగ్ వేసవి రాజధానిగా వుండేది. అందువల్లనే డార్జిలింగ్‌లో ఎన్నో యూరోపియన్ కట్టడాలున్నాయి. ఢిల్లీ రాజధాని అయిన తరువాత బ్రిటీషువారు సిమ్లాను వేసవి రాజధానిగా చేసుకున్నారు. క్రొత్తగా చేరిన సిస్టర్స్ మతపరమైన రోజు వారి జీవితమును గురించి నేర్చుకున్నారు. వారికి లేఖనాలు గురించి, ప్రార్థన గురించి లొరిటో సంస్థ గురించి, ఆ సంస్థలోని కొందరు సెయింట్స్ జీవితాలు గురించి బోధించారు. 1609లో మేరివార్డ్ అనే ఇంగ్లీషు యువతి జసూట్ ఫాదర్స్ సంస్థ ది సొసైటీ ఆఫ్ జీసస్ రూల్స్ ప్రకారము తన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ది బ్లెస్డ్ వర్జిన్ మేరి అనే సంస్థను స్థాపించారు. కాన్వెంట్‌లో కూర్చుని ఉండకుండా నాలుగు గోడలను దాటి పేదవారికి సేవచేయడం ముఖ్య ఉద్దేశమై యున్నది. మేరివార్డ్ సమాధిపై ఈ విధంగా వ్రాశారు. "To love the poor, perserve in the same, Live, Die and Rise with them" ఈ మాటలు ఆగ్నెస్ హృదయాన్ని జయించాయి.

**(సశేషం)**

చిన్నపిల్లల పేజి

# బైబిలు కథలు - న్యాయాధిపతులు

పిల్లలూ బాగున్నారా? ఎగ్జామ్స్ బాగా వ్రాశారా! సెలవలు కేవలం ఆడుకోవడానికి మాత్రమే కాక అమ్మకి సాయం చేయండి. అలాగే బైబిలు చదువుకోవడం, ప్రార్ధన చేసు కోవడం మర్చిపోవద్దు. యెహోవాయందు భయభక్తులు కలిగి యుండుట జ్ఞానమునకు, తెలివికి మూలము అని సామెతలు గ్రంథంలో ఉంది. సరే, మరి మనం కథలోకి వెళ్దాము.

యెహోషువ చనిపోయాక ఇశ్రాయేలీయులను నడిపించే నాయకుడు లేకపోవడంతో ఎవరికి నచ్చినట్టు వారు ఉంటూ దేవున్ని కూడ మర్చిపోయారు. దేవుడు వారి కోసం న్యాయాధిపతులను ఏర్పరిచాడు. అయినప్పటికి ఇశ్రాయేలీయులు దేవుని మాట వినకపోవడంతో దేవుడు వారిని అరామ్నహరా యిము రాజుకి అప్పగించాడు. 8సం॥లు అతనికి దాసులుగా ఉన్న ఇశ్రాయేలీయులు దేవునికి మొరపెట్టగా దేవుడు ఒత్నీయేలు అనే అతన్ని ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతిగా నియమించాడు. ఒత్నీయేలు దేవుని ఆత్మ వలన అరామ్నహ రాయిము రాజును ఓడించి ఇశ్రాయేలును రక్షించాడు. ఆ తర్వాత 40సం॥లు దేశం నెమ్మదిగా ఉంది. ఆ తరువాత మరల ఇశ్రాయేలీయులు దేవున్ని విడిచిపెట్టడంతో దేవుడు ఇశ్రాయేలీయులను మోయాబు రాజైన ఎగ్లోనుకి అప్పగించాడు. ఇశ్రాయేలీయులు 18సం॥లు ఎగ్లోనుకి దాసులుగా ఉన్నారు. అప్పుడు ఇశ్రాయేలీయులు మొర పెట్టగా దేవుడు వారి ప్రార్ధన ఆలకించి ఏహుదును ఇశ్రా యేలీయులకు రక్షకునిగా నియమించాడు. ఏహుదు కప్పం చెల్లించడానికి వెళ్ళి మోయాబు రాజైన ఎగ్లోనును చంపి ఇశ్రాయేలీయులను రక్షించి వారికి న్యాయాధిపతిగా ఉన్నాడు. ఆ తరువాత 80సం॥లు దేశం నెమ్మదిగా ఉంది. ఆ తరువాత ఇశ్రాయేలీయులు మరల దేవుని మరచి దేవుని దృష్టికి ద్రోహులు కాగా దేవుడు కనాను రాజైన యాబీనుకి ఇశ్రాయేలీయుల్ని అప్పగించాడు. కనాను సేనాధిపతి పేరు సీసెరా. ఇతను ఇశ్రాయేలీయుల్ని 20సం॥లు కఠినంగా బాధపెట్టాడు. అప్పుడు ఇశ్రాయేలీయులు దేవునికి మొర పెట్టగా దేవుడు దెబోరాను న్యాయాధిపతిగా నియమించాడు. ఈమె భర్త పేరు లప్పీదోతు. సీసెరా తన 900 రథములతో ఇశ్రాయేలీయుడైన బారాకు మీదకు రాగా, దేవుడు సీసెరాను, అతని సైన్యాన్ని కలవర పరచి వారిని బారాకునకు అప్పగించాడు. అయితే సీసెరా తప్పించుకొని కయీను సంతతికి చెందిన హెబెరు గుడారం దగ్గరకు వచ్చినపుడు హెబెరు భార్య యాయేలు సీసెరాను గుడారంలోకి రమ్మనగా సీసెరా దాహంగా ఉంది నీళ్ళు ఇవ్వమని అడుగుతాడు. యాయేలు నీళ్ళకు బదులు పాలను ఇస్తుంది. అలసట మీద ఉన్న సీసెరా నిద్రపోగా యాయేలు గుడారపు మేకును సీసెరా కణతలో దిగగొట్టి అతన్ని చంపగా ఇశ్రాయేలీయులు సీసెరా మీద జయాన్ని ఇచ్చిన దేవున్ని స్తుతించారు. ఆ తరువాత 40సం॥లు ప్రజలంతా నెమ్మదిగా ఉన్నారు. ఆ తరువాత ఇశ్రాయేలీయులు దేవున్ని మరచిపోగా దేవుడు వారిని మిద్యానీయులకి అప్పగించాడు. ఈ మిద్యానీయులు, అమాలేకీయులు కలిసి ఇశ్రాయేలీయుల పంటను నాశనం



చేసి వారి పశువుల్ని తీసుకొనేవారు. అప్పుడు ఇశ్రాయేలీయులు దేవునికి మొర పెట్టగా దేవుడు గిద్యోనును ఎన్నుకున్నాడు. దేవుని దూత గిద్యోనుకి కనబడి మిద్యా నీయుల నుండి ఇశ్రాయేలీయులను నీ ద్వార రక్షిస్తాడు. అంతేకాక నువ్వు యెహోవాకు ఒక బలిపీఠము కట్టాలి. దానిపై ఒక కోడెను యెహోవాకు బలిగా అర్పించాలి. మీ నాన్న కట్టించిన బయలు బలిపీఠాలన్ని పడగొట్టాలి అని చెప్పింది. అప్పుడు గిద్యోను నా కుటుంబము ఎన్నికలేనిది కదా! నేను ఇవన్ని చేయగలనా? చేయలేను కదా అని అనుకొని దూత చెప్పిన మాటలను గిద్యోను నమ్మలేదు. అయితే దూత గిద్యోను తెచ్చిన మాంసమును రొట్టెలను దహించి అక్కడ నుండి మాయమైంది. అప్పుడు గిద్యోను మిద్యానీయులకు భయపడి రాత్రిపూట దేవునికి బలిపీఠము కట్టి, బలిని అర్పించి బయలు దేవతల బలిపీఠాలన్ని పడగొడతాడు. తెల్లవారగానే తమ దేవతల బలిపీఠాలు పడిపోయి ఉండటం చూసి ఎవరు చేసారో విచారించగా గిద్యోను అని తెలుసుకొని గిద్యోను తండ్రి అయిన యోవాషు దగ్గరకు వచ్చినపుడు యోవాషు బయలును వాదించమని చెప్పి గిద్యోనుకు యెరుబ్బయేలు అని పేరు పెడతాడు. యెరుబ్బయేలు అంటే వాదించువాడు అని అర్థం. ఆ తరు వాత మిద్యానీయులు, అమాలేకియులు ఇశ్రాయేలీ యలపై దండెత్తడానికి సిద్ధమౌతున్నారని తెలిసి గిద్యోను దేవునికి ప్రార్థన చేసి నిజంగా దేవుడు ఇశ్రాయేలియుల్ని రక్షిస్తాడు అనడానికి రుజువుగా ఒక సూచక క్రియ చేయమని అడిగి గొఱ్ఱెబొచ్చు మాత్రమే తడిచి దాని ప్రక్కలంతా పొడిగా ఉండేల చేయమని అడుగుతాడు. దేవుడు అలాగే చేస్తాడు. గిద్యోను ఈ సారి గొఱ్ఱెబొచ్చు మాత్రమే పొడిగా ఉండి చుట్టు ప్రక్కలంతా తడిగా ఉండేలా చేయమని దేవున్ని అడు గుతాడు. దేవుడు అలాగే చేస్తాడు. అప్పుడు గిద్యోను ప్రజలందరిని యుద్ధానికి సిద్ధం చేస్తుండగా దేవుడు భయ పడేవారిని వెళ్ళిపొమ్మని చెప్పగా 22,000 మంది వెళ్ళి పోతారు. ఇంకా గిద్యోనుతో 10,000 మంది ఉన్నారు. దేవుడు వారిని నీళ్ళ దగ్గరకు వెళ్ళి కుక్క గతికినట్లు గతకమని చెప్తాడు. ఎవరైతే కుక్క గతికినట్టు గతికారో వారు మాత్రం ఉండి మిగిలిన వారిని ఇళ్ళకు పంపివేయమని చెప్పగా గిద్యోను ఆ సరిగా గతికిన ఆ 300 మందిని ఉంచి మిగిలిన వారిని పంపివేస్తాడు. అప్పుడు దేవుడు గిద్యోనుతో అమాలేకి యుల దండులోకి వెళ్ళు వారిని నీకు అప్పగిస్తాను అని చెప్తాడు. గిద్యోను తన పనివాడైన పూరాతో దండు దగ్గరకు వెళ్తాడు.

అమాలేకియులు, మిద్యానీయులు వారి ఒంటెలు ఆ మైదానం అంతా నిండిపోయారు. లెక్కించడానికి వీలు లేనంతమంది దండులో ఉండగా ఒకడు తన స్నేహితునితో నేనొక కల కన్నాను ఆ కలలో మిద్యానీయుల దండులోకి ఒక యవలరొట్టె దొర్లుకుంటూ వచ్చి దండులోని గుడారాన్ని పడేసింది అన్నాడు. అప్పుడా స్నేహితుడు అది గిద్యోను ఖడ్గమే. దేవుడు ఈ దండంతటిని అతని చేతికి అప్పగిస్తున్నాడు అని చెప్పుకోవడం గిద్యోను విని దేవుడు మిద్యానీయుల దండును తమ చేతికి అప్పగించబోతున్నాడని తెలుసుకొని ఇశ్రాయేలీయులదండులోకి వెళ్ళి తనతో ఉన్న 300 మందిని మూడు భాగాలుగా చేసి ప్రతి ఒక్కరిని ఒక కుండ, కుండలో దివిటి, బూర పట్టుకొని బయల్దేరి మిద్యాను దండు దగ్గరకు వెళ్ళారు. గిద్యోనుతో ఉన్న గుంపు దండు చిట్ట చివరికి వెళ్ళి కుండలను పగలగొట్టి బూరలను ఊదగా మిగిలిన రెండు గుంపుల వాళ్ళు కూడ కుండలను పగలగొట్టి దివిటీలు పట్టుకొని బూరలు ఊదుతూ యెహోవా ఖడ్గము గిద్యోను ఖడ్గము అని పెద్దగా కేకలు వేయగా దేవుడు అమాలేకియులను ఇశ్రాయేలీయుల చేతికి అప్పగింపగా గిద్యోను మిద్యాను అధిపతులైన ఓరేబు, జేయబులను మిద్యాను రాజులైన జెబహు, సల్మున్నాలను కూడ చంపి ఇశ్రాయేలీయులను రక్షించాడు. గిద్యోను కాలంలో ప్రజలు 40సం॥లు నెమ్మదిగా ఉన్నారు.

మరికొంతమంది న్యాయాధిపతుల గురించి వచ్చే సంచికలో తెలుసుకుందాం! ఈ వేసవి కాలపు సెలవులలో సద్వినియోగం చేసుకోడానికి మీరు బైబిలును పూర్తిగా చదవటానికి ప్రయత్నం చేయండి. దేవుడు మిమ్మును మీ కుటుంబమును దీవించును గాక!

# విడువని దేవుడు

దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు అని అందరికి తెలుసు కానీ దానిని పూర్తిగా నమ్మం. నిజంగా నమ్మితే భవిష్యత్‌ను గురించి చింతించము. శ్రమలలో, బాధలలో కృంగిపోము. మనలో ప్రతి ఒక్కొక్కరి పట్ల ఆయన ప్రత్యేకమైన ప్రణాళిక కలిగి ఉన్నాడు. శ్రమలలో ప్రతి ఒక్కరు దేవుడు నన్ను మరచిపోయాడు అనుకుంటారు. కానీ ఆయన మీద ఆధారపడే వారితో ఆయన ఎల్లప్పుడు ఉంటాడు.

దేవుని నిజముగా నమ్మిన ఒక వ్యక్తి సాయంత్రం వేళ సముద్రతీరాన కూర్చొని అస్తమిస్తున్న సూర్యున్ని, ఆ సూర్యుని కిరణాలు పడి మెరుస్తున్న నక్షత్రాల వలె ఉన్న అలలు చూస్తూ దేవుని సృష్టి ఎంత అద్భుతమో కదా! అను కున్నాడు. దేవుడు తన జీవితంలో దేవుడు చేసిన మేలులను తలుచుకుంటు మనసులో దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తూ ఉండగా అకస్మాతుగా ఎవరో తనని పిలిచినట్లు అనిపించగా వెను దిరిగి చూసి ఆశ్చర్యపోయాడు. ఎందు కంటే తనను పిలిచింది ఎవరో కాదు సాక్షాత్తు యేసయ్యే. అప్పుడు అతను యేసయ్య ఆ వ్యక్తి జీవితం మొత్తాన్ని అంటే చిన్నతనం నుండి ప్రతి సన్నివేశాన్ని అతనికి చూపిస్తు న్నాడు. ప్రతి సన్నివేశంలో రెండు జతల అడుగు జాడలు కనబడుతున్నాయి. ఒక జత అడుగుజాడలు తనవిగా గుర్తించి మరొక జత అడుగుజాడలు ఎవరివై ఉంటాయని ఆలోచి స్తుండగా ప్రభువు ఆ రెండో జత అడుగు జాడలు నావే. నువ్వు నా మీద ఆధారపడ్డావు కాబట్టి నేను నీతో కూడ ఉన్నాను అన్నాడు. అప్పుడు ఆ వ్యక్తి చాలా సంబరపడి పోయాడు. అలా దేవుడు ఆ వ్యక్తి జీవితంలో ఆనందకరమైన చాలా సన్నివేశాలు చూపించాడు. ఆ తరువాత అతను ఎదుర్కొన్న కష్టాలు, శ్రమలు చూపించసాగాడు. ఆ కష్టాలు చూడగానే అతని హృదయమంతా బాధతో, వేదనతో నిండి పోయింది. కొంతసేపటికి తేరుకొని చూసేసరికి తన శ్రమల సన్నివేశాలన్నిటిలో ఒక్క జత అడుగుజాడలే కనిపించాయి. అంటే నా శ్రమలలో దేవుడు తనను విడిచిపెట్టేశాడు అందుకే తనకు శ్రమలు కలిగాయి అనుకున్నాడు. మనసంతా బాధతో నిండిపోయింది. నేను దేవునిపై ఆధారపడి బ్రతుకుతున్నాను కదా దేవుడు నాకెందుకు సహాయం చేయలేదు? అని కోపం వచ్చింది. వెంటనే యేసయ్యను అడిగేశాడు నా శ్రమలలో నాతో నీవెందుకు లేవు? నా ఒక్కడి అడుగుజాడలే ఎందుకు ఉన్నాయి? అని. అప్పుడు యేసయ్య చిన్నగా నవ్వి ఆ అడుగు జాడలు నీవి కావు, అవి నావి. నీ శ్రమలలో నేను నిన్ను ఎత్తుకొని నడిచాను. అందుకే నా ఒక్కడి అడుగు జాడలే కనిపిస్తున్నాయి అన్నాడు యేసయ్య. దేవుని అచంచల మైన ప్రేమను ఊహించడం అసాధ్యం.

శ్రమలు కలిగితే అప్పటి వరకు దేవునిపై ఉన్న మన విశ్వాసం, నమ్మిక అన్ని పోయి ఆ స్థానంలో దేవుని పై కోపం, అపనమ్మకం కలుగుతాయి దేవుడు ఎందుకు ఇలాంటి పరిస్థితిని అనుమతించాడని ఆయనను నిందిస్తామే తప్ప శ్రమలలో మనల్ని ఎత్తుకొని నడిచేవాడు, ఎలాంటి పరిస్థితినైన చక్కజేయగలిగేవాడు, ఏ స్థితికైన చాలిన దేవుడు మనతో ఉన్నాడు అని గ్రహించము. అందుకే కంగారు పడతాము. దేవుడు మరణము వరకు మనలను నడిపించే వాడు అని బైబిల్ సెలవిస్తుంది.

"ముదిమి వచ్చు వరకు నిన్ను ఎత్తుకొనువాడను నేనే తలవెంట్రుకలు నెరయు వరకు నిన్ను ఎత్తుకొనువాడను నేనే, నేనే చేసియున్నాను చంకపెట్టుకొనువాడను నేనే, నిన్ను ఎత్తుకొనుచు రక్షించువాడను నేనే" - యెషయా 46:4

"చూడుము నా యరచేతుల మీదనే నిన్ను చెక్కి యున్నాను" యెషయా 49:16. ఆయనే మనల్ని ఎత్తుకొని నడుస్తాను అంటున్నాడు. ఇక మనకి చింత ఎందుకు? ఎటువంటి శ్రమ ఎదురైనా ఆయన మనలను విడువక మనలను ఎత్తుకొని నడిచే గొప్ప దేవున్ని కలిగి ఉన్నందున నిబ్బరము కలిగి ఆయనలో ఆనందించాలి.

8వ పేజీ తరువాయి....

ఆయన కొరకు ఎదురు చూసేవారిని శ్రమ గడియలలో నుండి తప్పించి తీసుకొనిపోవుటకు యేసుప్రభువు వస్తాడు (ప్రకటన 3:10). అంత్య దినములలో సంభవించె వాటినన్నిటిని తప్పించుకొనుటకు పరిశుద్ధంగాను, పవిత్రముగాను ఉండ మని హెచ్చరిస్తున్నాడు (లూకా 21:36). అన్ని వేళలలో ఈ వాగ్దానములు మీ ఆలోచనలకు ముందు ఉండాలి. ఈ లోక ములో జరుగు విషయాల సమాచారంతో మనం దుష్ట సంఘ ములో చేరకుండా జాగ్రత్త పడాలి. చీకటి జీవితంలో జీవించ డం మంచిది కాదు. ఆయన మన జీవితానికి వెలుగు కాబట్టి ఎపుడు మన దృష్టి యేసు మీదనే కేంద్రీకరించాలి. దేవుని కాపుదలనిచ్చు వాక్యమును నిరంతరం సాధ్యమైనంత కంఠత పెట్టు. దేవుడు మనలను తన అరచేతిలో ఉంచుకున్నాడు కనుక ఏది మనలను ఆయన నుండి లాగుకొనలేదు. భయ మును ఆందోళనను తొలగించె వేలకొలది వాగ్దానములు మనకున్నాయి. ఈ లోక నాశనం కొరకు సాతాను ఆడబోవు ఆట మీరు ఎరుగుదురు. కనుక ఈ అంత్య దినములలో మీరు మెలకువ కలిగి ఉండాలని నా ప్రార్థన. అపవాదిని, వాని తంత్రములు మన ప్రభువుకు ముందే తెలుసు కాబట్టి మనం పట్టబడకుండా వాని ప్రయత్నములు అడ్డుకొనె అనేక లేఖన భాగాలను మనకు ఇచ్చాడని జ్ఞాపకం చేసుకుందాం. మనము ఏమైయున్నామో జ్ఞాపకం చేసుకొనుడి. మరచిపోవద్దు. క్రీస్తు యేసు నందు మనకు జయం ఇస్తున్న తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదము.

(సమాప్తం)

## ప్రకటన

**క్రైస్తవ కథలు, వ్యాసాలు, రచనలు, కవితలు, పాటలు మొదలగునవి మా ప్రియ పాఠకుల నుండి కోరడమైనది. ఆసక్తి గలవారు తమ తమ భావాలను మా పత్రిక ద్వారా పాఠకులకు అందించవచ్చు. ఉత్తమ కథకు నగదు బహుమానం వుంటుంది. క్రైస్తవకథ ఏదైనా 2 పేజీలకు మించకూడదు.**

## -: పాఠకులకు గమనిక :-

**ఫేస్‌బుక్, ఆన్‌లైన్ తెలుగుబైబిల్ వెబ్ సైట్, బైబిల్ క్విజ్ ద్వారా ఒక సంవ త్సరం పాటు ఉచితంగా పత్రిక పొందు తున్న పాఠకులకు సంవత్సరం ముగిసిన వెంటనే వారికి పత్రిక నిలిపివేయడం జరుగుతుంది. కాబట్టి ముందుగానే సంవత్సర చందా రూ.200/- కట్టి రెన్యువల్ చేసుకోవడం ద్వారా 2 సంవత్సరాలు పత్రిక పంపబడుతుంది. పాఠకులు సహృదయంతో అర్థం చేసుకొని వెంటనే సంవత్సర చందా పంపగలరు. -ఎడిటర్**

## చందాదారులకు జన్మదిన ప్రకటనలు ఉచితం

**మీ లేదా మీ కుటుంబ సభ్యుల యొక్క 5వ తేదీ తర్వాత తేదీలలోని సందర్భాలను మాత్రమే పంపించాలి. ఫోటో ప్రచురించాలంటే ఫుల్ ఫోటోని Whatsapp ద్వారా 9440217726కి లేదా ఈ-మెయిల్ ద్వారా holiness.ierf@gmail.comకి పంపాలి. పోస్ట్‌లో పంపకూడదు.**

# చందాదారుల వివరాలు

| | |
|---|---|
| శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ | రూ. 2,000 |
| శ్రీమతి పి. అనిత, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం జిల్లా | రూ. 1,200 |
| కుమారి జయదేవి, గుంటూరు | రూ. 1,000 |
| శ్రీమతి ఆర్. జయమ్మలాబాను, గుంతకల్ | రూ. 1,000 |
| శ్రీమతి సి.హెచ్.సుభాషిణి, గుడివాడ, కృష్ణాజిల్లా | రూ. 1000 |
| శ్రీ కె. ఐజక్ ఒంగోలు, ప్రకాశం జిల్లా | రూ. 1000 |
| పేరు తెలీదు (21-2-18 తేది) బ్యాంక్ అకౌంట్ | రూ. 1000 |
| శ్రీమతి రత్నకుమారి, కరీంనగర్ | రూ. 500 |
| శ్రీ పరుసు వెంకటరావు, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ పి. యేసుబాబు లోకేష్, ఎర్రంపల్లి, ప.గో.జిల్లా | రూ. 500 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 500 |
| కుమారి లీనా, బెంగుళూరు | రూ. 500 |
| శ్రీ వి. యోహాను, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 500 |
| శ్రీమతి కె.లూధియ, గోగులమూడి, గుంటూరుజిల్లా | రూ. 500 |
| శ్రీ యం. నిర్మల్‌కుమార్, అనంతపురం | రూ. 500 |
| శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, హైదరాబాద్ | రూ. 500 |
| కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం | రూ. 500 |
| శ్రీ ఏ. పరిశుద్ధ రాజు, నరసాపురం | రూ. 500 |
| పాస్టర్.టి.రమేష్ అబ్రాహాము, పెన్నాడ, ప.గోజిల్లా | రూ. 500 |
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. 500 |
| పేరు తెలీదు (తేది12-10-17) బ్యాంక్ అకౌంట్ | రూ. 400 |
| పాస్టర్ పి. సత్యానందం, మౌలాలి, హైదరాబాద్ | రూ. 300 |
| పాస్టర్ జి. నల్లయ్య, కందుకూరు, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ కె. సురేష్, ఉప్పరపల్లె, కడప జిల్లా | రూ. 300 |
| శ్రీ టి. నాగరాజు, చీమకుర్తి, ప్రకాశంజిల్లా | రూ. 300 |
| శ్రీ ఐ. అనిల్‌కుమార్, కాకినాడ, తూ.గో.జిల్లా | రూ. 300 |
| శ్రీమతి వి.శారాభాయి, భీమవరం | రూ. 300 |
| శ్రీమతి యం. పుల్లమ్మ, కడప | రూ. 300 |
| శ్రీ బాలాజీరావు సింథియా, వైజాగ్ | రూ. 300 |
| కుమారి షెఫేలా, దొనకొండ, ప్రకాశం జిల్లా | రూ. 300 |
| శ్రీ కె. ఉజ్జీవరాజు, వనపర్తి, మహబూబ్‌నగర్‌జిల్లా | రూ. 250 |
| శ్రీ ఆర్. ఇన్నయ్య, గుంతకల్లు | రూ. 200 |
| శ్రీ టి. చిన్నా, మల్కీపురం, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి బి. ప్రేమలత, కడప | రూ. 200 |
| శ్రీమతి కె. వాణికుమారి, చీరాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ డి. సుమన్, రుద్రాంగి, కరీంనగర్‌జిల్లా | రూ. 200 |
| పాస్టర్ పి. కొర్నేలి, మామిళ్ళపల్లి, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి జి. లీలారాణి, ఒంగోలు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ బి. నాగభూషణం, వెంకటగిరి, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, పెదదోర్నాల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| కుమారి కె. లక్ష్మిప్రియ, ఒంగోలు | రూ. 200 |
| శ్రీ కె. దుర్గాప్రసాద్, రాజమండ్రి | రూ. 200 |
| శ్రీ పి. గిద్యోను, నేరేడ్‌మెట్, హైదరాబాద్ | రూ. 200 |
| శ్రీ కె. సందీప్‌తేజ, సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా | రూ. 200 |
| శ్రీ వై. జోసఫ్, భీమవరం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి.నిర్మలశాంసన్, వెలిగండ్ల, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి కె. ప్రేమారూత్, గుంటూరు | రూ. 200 |
| శ్రీ కె. జెకర్యా, నర్సీపట్నం, విశాఖపట్నజిల్లా | రూ. 200 |
| శ్రీమతి యం. అరుణకుమారి, విశాఖపట్నం | రూ. 200 |
| శ్రీ కె. యెషయా, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి టి. సుమలత, ఆర్.జి.పురం, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీమతి ఎన్. సరోజిని, నెల్లూరు | రూ. 200 |
| శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా | రూ. 200 |
| శ్రీమతి సి.హెచ్. పుష్పారాణి, కాకినాడ | రూ. 200 |
| శ్రీ కె. లాజరస్, కొయ్యలగూడెం, ప.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ యం.శ్రీకర్‌కుమార్, జుజ్జూరు, కృష్ణాజిల్లా | రూ. 200 |
| శ్రీ ఆర్. శ్రీనివాస్, రావులపాలె, తూ.గో.జిల్లా | రూ. 200 |
| శ్రీ పి. దేవదానం, నగరంపాలెం, గుంటూరు | రూ. 200 |
| శ్రీ యం. ఐజక్, దాసన్నపేట, విజయనగరం | రూ. 200 |
| శ్రీమతి కె. హేమాబాబ్జి, భీమవరం | రూ. 200 |
| శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి,తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ సి.హెచ్.రామక్రిష్ణ, ఏలూరు, ప.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ కె.రవికుమార్, హైదరాబాదు | రూ. 200 |
| శ్రీ కె.వి.వి.రమణ, గండేపల్లి, తూ.గో జిల్లా | రూ. 200 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. 200 |
| శ్రీ కొట్టె కమల్, శ్రీరాంపురం, ఆదిలాబాద్ | రూ. 150 |
| పాస్టర్ జె. జయరాములు, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ ప్రకాశం, నారాయణపురం, వరంగల్‌జిల్లా | రూ. 150 |
| శ్రీ కె.జె. జ్యోతిరాజ్, మార్కాపురం | రూ. 150 |
| శ్రీ పి. ఆనంద్‌సాగర్, కాకినాడ | రూ. 150 |
| పాస్టర్ వి.ఎ.యన్.ప్రసాద్, జడ్చర్ల | రూ. 150 |
| పాస్టర్ టి. విజయపాల్, నరసరావుపేట | రూ. 150 |
| శ్రీమతి బి. ఎస్తేర్‌రాణి, గోగులమూడి, గుంటూరు జిల్లా | రూ. 150 |
| పాస్టర్ టి. ఆదాము, శంకవరప్పాడు, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీమతి బి. కళ్యాణి, బెంగుళూరు | రూ. 150 |
| పాస్టర్ ఎ మత్తయ్య, వినుకొండ, గుంటూరు జిల్లా | రూ. 150 |
| శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా | రూ. 150 |
| శ్రీమతి పి. విజయలక్ష్మి, ఎర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా | రూ. 150 |
| పాస్టర్ బి. నెహెమ్యా, చిన్నగంజాం, ప్రకాశంజిల్లా | రూ. 150 |
| శ్రీ టి. సునీల్‌కుమార్, కోవెరపాలెం, నెల్లూరుజిల్లా | రూ. 150 |
| శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ | రూ. 150 |
| వి. మేరినిర్మల, మెట్రోపాలిటన్ మిషన్, విజయవాడ | రూ. 150 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. 150 |

పాస్టర్ బి. జకర్యా, రావిపాడు, ప్రకాశం జిల్లా రూ. 100

**ఏప్రిల్ నెలలో చందాకట్టిన వారు**

| | | |
|---|---|---|
| శ్రీ పి. ఇమ్మానియేలు, విజయవాడ | రూ. | 500 |
| శ్రీ యం. అబ్రాహాము, తాడేపల్లి, గుంటూరు | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.7-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| పేరు తెలీదు (తేది.15-4-18), బ్యాంకు అకౌంట్ | రూ. | 200 |
| శ్రీ టి. మరియబాబు, గొట్టిపాడు, ప్రకాశంజిల్లా | రూ. | 200 |
| శ్రీ టి. మధుసూధన్, గుంటూరు | రూ. | 150 |

**మనియార్డరు ద్వారా, నెట్ బ్యాంకింగ్ ద్వారా డబ్బు ట్రాన్స్ఫర్ చేసిన వారు తప్పని సరిగా మాకు ఫోన్ చేసి తెలియజేయాలి. లేనిచో వారి పేరు చందాదారుల లిస్టులో ఉండదు. చందాకట్టిన వారిలో ఎవరి పేరైనా లేనిచో దయచేసి 9440217726 నంబరుకి ఫోన్ చేయమని కోరుచున్నాము**


**బైబిల్ క్విజ్-39 ప్రశ్నలకు జవాబులు వ్రాసిన వారు :**

1) **శ్రీమతి కె.సుభద్ర,** కస్తూరిబాపేట, విజయవాడ, కృష్ణా జిల్లా
2) **శ్రీ కె. బెంజిమెన్,** విజయవాడ, కృష్ణా జిల్లా
3) **శ్రీ టి. చిన్నా,** గొల్లపాలెం, మల్కీపురం (మం),తూ.గో.జిల్లా
4) **శ్రీమతి గ్రేస్మంజుల,** బెంగుళూరు
5) **శ్రీమతి కె. మేరి బ్యూలా,** చింతలపూడి, తూ.గో జిల్లా
6) **శ్రీ టి.నాగార్జున,** హుజురాబాద్, కరీంనగర్.జిల్లా
7) **శ్రీ పి. చిన్నారావు,** విజయవాడ
8) **శ్రీమతి జె.డి. సుహాసిని** ,రాజమండ్రి, తూ.గో జిల్లా
9) **శ్రీమతి. జి.రోజమ్మ,** వేటపాలెం, ప్రకాశం జిల్లా
10) **శ్రీ కె. లోకేష్,** భద్రాద్రి,కొత్తగూడెం
11) **శ్రీమతి బి. సౌజన్య,** విజయవాడ, కృష్ణా జిల్లా
12) **శ్రీమతి ఉషాకిరణ్,** విజయవాడ, కృష్ణా జిల్లా
13) **కుమారి సి.షెఫెల,**దొనకొండ, ప్రకాశం జిల్లా
14) **శ్రీమతి.వి.శారాబాయి,** భీమవరం, ప.గో.జిల్లా
15) **శ్రీమతి.వై.కెజియా సత్యసారథి,** హైదరాబాద్
16) **శ్రీ టి. మధుసూదన్** , గుంటూరు
17) **పాస్టర్ జె.జయరాములు,** కాకినాడ, తూ.గో.జిల్లా
18) **వి. సూజన్**ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్నగర్. జిల్లా
19) **శ్రీమతి విజయ,** హైదరాబాద్
20) **కె.చిట్టికుమారి,** కేశవదాసుపాలెం, తూ.గో.జిల్లా

**గమనిక :** ఈ ప్రశ్నలన్నిటికి సమాధానాలు బైబిలు నుండి గ్రహించవచ్చును. మీరు ఈ బైబిల్ క్విజ్లో పాల్గొనటం ద్వారా బైబిలు జ్ఞానమును సంపాదించా లన్నదే మా ఉద్దేశ్యం. కావున ప్రతి ఒక్కరూ ఈ బైబిల్ క్విజ్లో పాల్గొని బైబిలు జ్ఞానము సంపాదించటంతో పాటు బహుమతులు గెలుపొందవలసినదిగా కోరుచున్నాము.

## ఈ నెల ప్రశ్న - మే-2018

ఏ మాసములో ప్రాకారము కట్టుట సమాప్తమాయెను?
(నెహెమ్యా)
(రెఫరెన్సు తప్పని సరిగా ఉండాలి)




మీ జవాబు ఈ నెల 20వ తేది లోపు **ఈనెల ప్రశ్న (మే) జవాబు:** అని టైపు చేసి మీ పేరు, పత్రిక సీరియల్ నంబరుతో **SMS** ద్వారా 9440217726 నంబరుకి పంపించాలి. సరైన సమాధానం పంపిన వారిలో 'లక్కిడిప్' ద్వారా ఒకరిని ఎంపిక చేసి వారికి రూ.125/- లు విలువ చేసే **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అనే 1000 పాటలు ఉన్న పుస్తకము బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే ఈ అవకాశం **'చందాదారులకు మాత్రమే'**. అనగా చందా చెల్లించిన వారు మాత్రమే ఈ ప్రశ్నకు జవాబు పంపించాలి. 20వ తేది లోపు చందా చెల్లించే వారు కూడా పాల్గొనవచ్చును.

**ఏప్రిల్ నెల ప్రశ్నకు జవాబు పంపించిన వారు**
జవాబు : శెరాయా (ఎజ్రా 7:1)

1) కుమారి యం. విక్టోరియారాణి, యర్రగొండపాలెం
2) శ్రీమతి కె. సుభద్ర, విజయవాడ, కృష్ణాజిల్లా
3) శ్రీమతి జి. రోజమ్మ, చీరాల, ప్రకాశం జిల్లా
4) శ్రీమతి వై. కెజియాసత్యసారధి, హైదరాబాద్ల్
5) కుమారి సి.షెఫెల,దొనకొండ, ప్రకాశం జిల్లా
6) శ్రీ టి. చిన్నా, గొల్లపాలెం, తూ.గో.జిల్లా
7) శ్రీ టి. మధుసూధన్, గుంటూరు
8) శ్రీమతి జె.డి. సుహాసిని ,రాజమండ్రి, తూ.గో జిల్లా
9) శ్రీ పి. చిన్నారావు, విజయవాడ, కృష్ణాజిల్లా
10) శ్రీపాస్టర్ జె.జయరాములు, కాకినాడ, తూ.గో.జిల్లా
11) వి. సూజన్ప్రిన్సి, జడ్చర్ల, మహబూబ్నగర్. జిల్లా
12) శ్రీటి.మరియబాబు, గొర్రెపాడు, బల్లికురవ(మం),ప్రకాశం జిల్లా

లక్కిడిప్ ద్వారా **'ఆంధ్రక్రైస్తవ ఉజ్జీవ కీర్తనలు'** అను పాటల పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి జె.డి. సుహాసిని, రాజమండ్రి**



# అక్షరయజ్ఞం

## బైబిల్ క్విజ్ - 40

యెషయా 11 నుండి 30 వరకు



శ్రీమతి కె. ప్రసన్న పరాక్రమ్

1. యెహోవా యూఫ్రటీసు నదిని ఎన్ని కాలవలుగా చీలగొట్టును? (యెషయా 11అ)
2. జనములలో ఏమి ప్రచురము చేయాలి? (12అ)
3. యెహోవా దినమందు ఏ దేశపు సువర్ణము కంటే నరులు అరుదుగా ఉంటారు? (13అ)
4. ఎవరి సంతానము ఎన్నటికి జ్ఞాపకమునకు తేబడదు? (14అ)
5. ఏ నీటి తావులు ఎడారులౌతాయి? (15అ)
6. దేని వలన సింహాసనము స్థాపింపబడును? (16అ)
7. ఎవరు తమ్ము సృష్టించిన వానివైపు చూతురు?(17అ)
8. ఆయన నామామునకు నివాసస్థలముగా ఉండు పర్వతము ఏది? (18అ)
9. ఏ దేశము మధ్యన యెహోవాకు బలిపీఠము ఉండును? (19అ)
10. యెషయా ఎన్ని సం॥లు దిగంబరియై జోడు లేక నడిచెను? (20అ)
11. ఎవరు ప్రభావమంతయు ఒక్క ఏడాదిలోగా నశించును? (21అ)
12. హిల్కీయా కుమారుని పేరు ఏమిటి? (22అ)
13. తూరు ఎన్ని సం॥లు మరవబడును? (23అ)
14. దేని ముఖము మారును? (24అ)
15. ఎవరి జయకీర్తన అణచివేయబడును? (25అ)
16. ఎవరికి దయ చూపినను వారు నీతిని నేర్చుకొనరు? (26అ)
17. పరిశుద్ధ పర్వతము ఎక్కడ ఉంది? (27అ)
18. ఎవడు కలవరుపడడు?(28అ)
19. ఎవరు నశించెదరు? (29అ)
20. తోపెతు ఎవరికి సిద్ధపరచబడియున్నది? (30అ)

లక్కిడిప్ ద్వారా **"అద్భుత సజీవ సాక్ష్యములు"** అను పుస్తకమును బహుమతిగా పొందిన వారు :
**శ్రీమతి బి. సౌజన్య**, విజయవాడ

**గమనిక :–** మీ జవాబులను **SMS/Whatsapp**ద్వారా కూడా పంపవచ్చును. **SMS/Whatsapp** ద్వారా పంపేవారు మీ పేరు, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరుతో **"బైబిల్ క్విజ్-40"** అని టైపు చేసి, ప్రశ్న నంబరు, జవాబు, బైబిల్ రెఫెరెన్సుతో జవాబులన్నీ ఒకే మేసేజ్‌లో 9440217726 నంబరుకు పంపాలి. పోస్టుకార్డు లేదా ఎన్వలప్ కవరు ద్వారా జవాబులు (తెల్లపేపరు మీద, అడ్రస్ లేబుల్ మీద ఉన్న సీరియల్ నంబరు, మీ ఫోన్ నంబరు వ్రాసి) పంపదలచిన వారు ఈ నెల 20వ తేదిలోపు **పరిశుద్ధత-బైబిల్ క్విజ్, పోస్ట్‌బాక్స్ నెం.28, ఒంగోలు-523001** అడ్రసుకు పంపగలరు.

**అన్ని ప్రశ్నలకు సరైన జవాబులు వ్రాసిన వారిలో ఒకరికి**
**"నాజరు" (సమ్సోను కథ)**
**అను పుస్తకము (వెల రూ. 65/-) లక్కిడిప్ ద్వారా ఎంపిక చేసి ఉచితంగా పంపబడును**

## బైబిల్ క్విజ్ - 39 జవాబులు

**1.** వెలుగు(ప్రసంగి. 11:7) **2.** విస్తారముగా విద్యాభ్యాసము (12:12) **3.** ఎన్గెదీ (పరమగీతము 1:14) **4.** నక్కలు (2:15) **5.** 60మంది శూరులు (3:7) **6.** 4:7 **7.** అంతరంగము (5:4) **8.** 80మంది (6:8) **9.** పుత్రదాత (7:13) **10.** ప్రేమను (8:7) **11.** బలవంతులు (యెషయా 1:31) **12.** యెరూషలేములో (2:3) **13.** వాత (3:24) **14.** మహిమ అంతటి (4:5) **15.** మేఘముల (5:30 ) **16.** 6:7 **17.** షెయార్యాషూబు (7:3) **18.** ప్రమాణవాక్యమును (8:20) **19.** భక్తిహీనత (9:18) **20.** క్షయరోగము (10:16)